neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 15 సోమవారం జూన్ 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 10 వెల : 5/-

## అఖిలేష్ కుమార్తెపై అసభ్యకర కామెంట్స్.. యూపీ సీఎం యోగీ సీరియస్

తెలంగాణ జూన్ 14 నీలగిరి వార్త



సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కుమార్తెపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# బ్యాంకులో మహిళల కష్టార్జితానికి భద్రత లేదా?

అధికారుల నిర్లక్ష్యంపై మహిళా సంఘం సభ్యుల పోరాటం!

నేరడిగొమ్ము నీలగిరి వార్త

నేరేడుగొమ్ము మండలం, తిమ్మాపురం గ్రామంలో చోటుచేసుకున్న ఒక ఘటన ఇప్పుడు స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి సంఘం' సభ్యులు, బ్యాంక్ అధికారుల అక్రమాలకు, బాధ్యతారాహిత్యానికి బలయ్యారు. తమ పొదుపు ఖాతాలోని నగదును అనుమతి లేకుండానే మళ్లించారంటూ సభ్యులు చేసిన ఫిర్యాదు బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతోంది.

### ఏమి జరిగింది? - నేపథ్యం

సంఘం సభ్యులు తమ భవిష్యత్తు కోసం, కష్టకాలంలో ఆసరాగా ఉంటుందని ఎంతో నమ్మకంతో బ్యాంక్ ఖాతాలో (నంబర్: 011310100007111) డబ్బులను పొదుపు చేసుకుంటున్నారు. అయితే, 2021 అక్టోబర్ 11వ తేదీన వారి ఖాతా నుండి రూ. 70,695/- ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే మరో ఖాతాకు (నంబర్: 0113100146743) బదిలీ అయ్యాయి. అనుమానం వచ్చిన సభ్యులు సంఘం బుక్-కీపర్ జిల్ల లక్ష్మయ్య (తండ్రి: భాలయ్య) సలహా మేరకు బ్యాంక్ అధికారులను ఆశ్రయించగా, అసలు విషయం బయటపడింది. ఆ ఒక్క బదిలీ మాత్రమే కాకుండా, మొత్తం రూ. 1,41,390/-లను సభ్యుల అనుమతి లేకపోయినా ఇతర సంఘాల ఖాతాలకు బ్యాంక్ అధికారులు సర్దుబాటు చేసినట్లు తేలింది.

### ప్రశ్నిస్తే అవమానకరమైన సమాధానాలు

అక్రమంగా నిధులు బదిలీ కావడంతో అవాక్కయిన మహిళలు, మేనేజర్‌ను నిలదీశారు. బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన బ్యాంక్ మేనేజర్, అహంకారపూరితమైన సమాధానాలు ఇవ్వడం గమనార్హం. "మీకు సంబంధం లేదు, మీకు నచ్చింది చేసుకోండి" అని నిర్లక్ష్యంగా సమాధానమివ్వడం పట్ల బాధితులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఒక ప్రభుత్వ/ప్రైవేట్ బ్యాంకులో ప్రజల డబ్బుకు రక్షణ కల్పించాల్సిన వ్యక్తులే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ఆపై బాధితులనే భయభ్రాంతులకు గురిచేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### న్యాయం కోసం నిరసన - పోలీసుల మెట్టిన బాధితులు

'మేము కూలి పనులు చేసుకుని, రూపాయి రూపాయి కూడబెట్టిన సొమ్ము ఇది. మమ్మల్ని అడగకుండానే మా డబ్బులను ఎలా వాడేస్తారు?" అని సంఘం ప్రతినిధులు కె. విజయ మరియు జి. శిరీష కన్నీటిపర్యంతమయ్యారు. తాము నిరక్షరాస్యులమని, తమ అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని బ్యాంక్ సిబ్బంది మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ బదిలీ వెనుక ఉన్న కుట్రను బయటపెట్టాలని, తమ నిధులను తిరిగి ఇప్పించాలని కోరుతూ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

### ప్రధాన డిమాండ్లు:

1) సమగ్ర విచారణ: ఈ నిధుల మళ్లింపు వెనుక ఉన్న బ్యాంక్ అధికారులు, బుక్-కీపర్ల పాత్రపై లోతైన విచారణ జరపాలి. 2) రికవరీ: అక్రమంగా బదిలీ అయిన మొత్తాన్ని వెంటనే వడ్డీతో సహా తిరిగి సంఘం ఖాతాలో జమ చేయాలి. 3) కఠిన చర్యలు: బాధ్యులైన సిబ్బందిని విధుల్లోంచి తొలగించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఈ ఘటనతో స్థానిక మహిళా సంఘాల్లో ఆందోళన నెలకొంది. బ్యాంక్ అధికారులు ఇప్పటికైనా స్పందించి, జరిగిన తప్పును సరిదిద్దుకుంటారా లేదా అనేది వేచి చూడాలి. పోలీసులు ఈ కేసును ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది ఇప్పుడు తిమ్మాపురంలో హాట్ టాపిక్‌గా మారింది. సామాన్య మహిళల నమ్మకాన్ని వమ్ము చేసిన బ్యాంక్ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రోడ్డును బాగు చేసుకున్న యువకులు:

నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :

నడిగూడెం మండలం ఎక్లాస్కన్ పేట తండా నుండి ఎక్లాస్ కన్ పేట గ్రామానికి వెళ్ళే రహదారి గుంతల తో పాదచారులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తున్న పరిస్థితిని గమనించిన తండా యువకులు శ్రమదానం చేసి కంకరతో గుంతలను పూడ్చి ఆదివారం నాడు బాగు చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపి రాథోడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మార్గాన్ని బాగు చేయించాలని కోరారు. అసలు వర్షాకాలం పాఠశాలలు కళాశాలలు పున ప్రారంభం అవుతున్న పరిస్థితులలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తండా యువకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమలో యూత్ సభ్యులు లావుడ్యా పవన్ కళ్యాణ్,సాయి కిరణ్ నాయక్ ,సైద నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు...





# అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోంది



▸ భారతీయ నావికుల మృతి: ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్ ▸ హర్మూజ్ జలసంధిలో భారత గాంధీ ▸ భారతీయుల బలహీనంగా ఉందని విపక్షాల ఆరోపణ

తెలంగాణ జూన్ 14 నీలగిరి వార్త

హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. "అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. "అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు" అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు.

# నడిగూడెం సర్పంచ్ ని సన్మానించిన మిత్రులు.

నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :

నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల నడిగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మిత్రుడు దున్నా శ్రీనివాస్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలలో చదువుకొని మాకు పరిచయం ఉన్న వ్యక్తి నడిగూడెం సర్పంచ్ గా ఎన్నిక కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని, గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని వారు కోరారు. గ్రామాభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. సన్మానించిన వారిలో జంపాల శ్రీనివాస్,యం సందీప్ కుమార్,దారా వెంకటేశ్వర్లు,కే శ్రీనివాస్ చారి, గులాం మహమ్మద్ జానీ,మరియమ్మ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ నాయకుడు కూచన రవి ని ఓదార్చిన.

## టిపిసిసి డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 19 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కూచన రవి తల్లి ఇటీవల చనిపోగా ఆకుటుంబాన్ని పరమార్శిశీ చడానికి వెళ్లిన టీ పి సీ సీ డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్, ఈరోజు కార్యక్రమం లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహమ్మద్ అయూబ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్ను రవి, బత్తుల వినోద్, బిల్లా శ్రీకాంత్, సుందరగిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారని నల్గొండ రమేష్ తెలిపారు.



# ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**నీలగిరి వార్తజూన్ 14 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం నాడు ఆర్ వి అవనీంద్ర గేటెడ్ కమ్యూనిటీ లొ 18వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఎమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు .ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ, 2డి ఎకో క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్ మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రయాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తు వులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, శ్రీనివాస్, ప్రసాద్, ఆర్ వి అవనీంద్ర అసోసియేషన్ సభ్యులు సంపత్ , పి వి చంద్ర శేఖర్, శ్రీ బాలాజీ నారాయణ , నవీన్ కుమార్, డి. శివ కోటేశ్వర రావు, ఏం. పార్థసారథి, తదితర సభ్యులు పాల్గొన్నారు, లాగార్డే నియా అపార్ట్మెంట్ సభ్యులు ప్రసాద్, ప్రవీణ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు,పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం




286 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బందికి, అసోసియేషన్ సభ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యు లకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ అందుబాటులో ఉంటారు అని తెలిపారు.

# "సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 14**

మునగాల: మండల సిపిఎం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు మండలపరిధిలోని ముకుందాపురం,గ్రామంలో సిపిఎం పార్టీ మండలకార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగినవి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రారంభిస్తూ మాట్లాడుతూ,నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మునగాల పరగణ. ముకుందాపురం లో సిపిఎం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరగడం ఈప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి బలశీ చేకూరుతుందని అన్నారు.ఆదివారం ముకుందపురంలో సిపిఎం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా అమెరికా సామ్రాజ్యవాదం ఇరాక్ పైన యుద్ధం. ఇజ్రాయిల్ దాడులు చేస్తూ తమ ఆధిపత్యాన్ని చలాయించాలని చూస్తుందన్నారు. ఇవాళ భారతదేశంలో బిజెపి మతోన్మాద దానికి తోడుగా అమెరికాకు అడుగులు మడుగులు ఒత్తుతూ ఈ దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టే స్థితిలో ఉన్నదని అన్నారు. అట్లాగే తెలంగాణ ప్రభుత్వం వాగ్దానాలు చేసి అమలు చేసే దాంట్లో చిత్తశుద్ధి లేదని అన్నారు. అందుకనే వీటిని అన్నిటికి వ్యతిరేకంగా మునగాల మండల సిపిఎంపార్టీ తెలంగాణ సాయుధ రైతంగపోరాట వారసత్వంగా పార్టీ సభ్యుల రాజకీయ క్లాసులు ఉపయోగపడతాయని అన్నారు. క్లాస్ టీచర్ రమేష్ దేశ చరిత్రలో కమ్యూనిస్టుల పాత్ర స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర, భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం ఈ ప్రాంతంలో తెలంగాణరైతాంగ పోరాటం జరిగిన తీరును స్వాతంత్రం వచ్చిన తరువాత దున్నేవానికి భూమి కావాలని సాధించటం కోసం కమ్యూనిస్టులు సాగించిన పోరాటాన్ని తెలియజేస్తూ క్లాసును బోధించడం జరిగింది అట్లాగే సిపిఎం పార్టీ జిల్లా సెక్రెటరీ సభ్యులు ములకలపల్లి రాములు మాట్లాడుతూ, మతోన్మాదం దాని పరిణామాలు గురించి మాట్లాడటం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీసభ్యులు జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా,మండల కమిటీ సభ్యులు బి కృష్ణారెడ్డి, చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, మండవ వెంకటాద్రి, వెంకన్న, శాఖ కార్యదర్శి సరికొండ నాగరాజు, వెంకట్ రెడ్డి, నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు కొంచం ఇక్కడ పట్టించుకోండి

### పాలన మారిన సమస్య మారలేదు

### లింగారెడ్డి గూడ లో డ్రైనేజీ సమస్య - ప్రజల ఆవేదన

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ లో చాలా కాలంగా డ్రైనేజీ సమస్య తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాత నేషనల్ హై వే రోడ్డు పక్కన గల మస్జీద్ మరియు మదర్స సమీపంలో షాద్ నగర్ వైపు నుంచి వస్తున్న అండర్ డ్రైనేజీ మురికి కాలువ నిలిచిపోయి దుర్వాసన వెదజల్లు తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు వర్షాకాలం ఉంది కాబట్టి మురికి నీరు నిండి పోయి దోమలు చేరి రోగాల బారిన పడుతున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# వడ్డెరులను డి ఎన్ టి లో చేర్చినందుకు సి ఎం చిత్ర పటానికి పాలాభిషేకం





**నీలగిరి వార్తజూన్ 14 శేరిలింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

శేరి లింగంపల్లి నియోజకవర్గం చందా నగర్ లో ఆదివారం రోజున వడ్డెరు లను విముక్త జాతులు (డి ఎన్ టి) లో చేర్చినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృత జ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చిత్రప టానికి పాలాభిషేకం చేయడం జరిగినది. వడ్డెర్లను డి ఎన్ టి లో చేర్చడానికి ఎంతో కృషి చేసిన మరియు ముఖ్యమంత్రి ని అదేవిధంగా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ని ఎన్నోసార్లు కలిసి వారిని ఒప్పించి వడ్డెరలను డి ఎన్ టి లో చేర్చడానికి ముఖ్య పాత్ర వహించిన తెలం గాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.సన్మాన అనం తరం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మా వడ్డెరులను డిఎన్టి నుండి తొలగించి వడ్డెరలకు ద్రోహం చేసిందని, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తిరిగి వడ్డెరులను డి ఎన్ టి లో చేర్చడం వడ్డెర జాతికి చేసిన గొప్ప న్యాయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర లక్ష్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జెరిపేటి సత్యనారాయణ రాజు , వడ్డెర సంఘం గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య , గన్ను దెబ్బ రాష్ట్ర ముఖ్య సలహాదారు డా. ఓర్సు కృష్ణయ్య , రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు లక్ష్మీనారాయణ , మక్కల పెంటేష్ , దం డగల రాములు , గోగుల శ్రీశైలం , గోగుల సతీష్ కుమార్ , ఈశ్వరయ్య , రాజు, దండవుల నాగరాజు , మల్లేష్ , కిరణ్ , మారి , రాములు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టు చీర కార్యక్రమానికి హాజరై ఐశ్వర్య ను ఆశీర్వదించిన

### డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

**నీలగిరి వార్త జూన్ 14. వనపర్తి జిల్లా ప్రతినిధి.**

వనపర్తి మండలం, కదుకుంట్ల గ్రామంలో ఇటిక్యాల ఐశ్వర్య పుట్టు చీర వేడుకకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారు హాజరై, ఐశ్వర్య ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు చిలక.శంకరయ్య, ఎం.కృష్ణ కుమార్ రెడ్డి, సి.శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ మంది.రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, పురెందర్ రెడ్డి,నరేష్ యాదవ్, కె.సురేష్, సత్యనారాయణ, కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి, మనోజ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవము

**నేటి వాస్తవాలు జూన్ 14 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)**

ఈరోజు ప్రపంచ రక్తదాతల దినోత్స వాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాలునందు రక్త దాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి.వి.వి. ప్రసాద్ (రిటైర్డ్ డైరెక్టర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) విచ్చేసి అధిక పర్యాయాలు రక్తదానం చేసిన కర్మయోగులైన పుణ్య మూర్తులకు ఆత్మీయ సత్కారము (శాలువా, జ్ఞాపిక) చేసి తదనంతరం ప్రసంగిస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానం. రక్తం దేహం అనే యంత్రానికి ఇంధనం వంటిది అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీనాడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం బిమానవత్వపు ఒక చుక్క రక్తదానం చేయండి - ప్రాణాలను కాపాడండి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానం చేసేందుకు వారిని చైతన్య పరచడంతో పాటు రక్తదాతలకు కృతజ్ఞతలను తెలియ జేయడం అని అన్నారు. పౌష్టికాహార లోపం ఉన్నవారికి, వ్యాధి నిరోధక శక్తి మందగించిన వారికి, ప్రమాదాలలో గాయపడిన వారికి, అనారోగ్యంతో ఆసు పత్రిలో చేరిన వారికి, యుద్ధ సమయంలో క్షతగాత్రులైన సైనికులకు, ప్రసవ సమయంలో గర్భిణులకు, తలసీమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసర పడుతుంది. అవసరానికి తగనంతగా రక్తం లభ్యత లేదు. సైన్స్ ఎంత అభివృద్ధి చెందినా రక్తం మానవ శరీరంలో మాత్రమే తయార వుతుంది. దేశ జనాభాలో యాభై శాతం మంది రక్తదానానికి అర్హులు. కానీ, ప్రతి వెయ్యి మందిలో కేవలం ఐదుగురు మాత్రమే స్వచ్ఛంద రక్తదానానికి ముం దుకు వస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్య వంతులైన స్త్రీ, పురుషులు 18 సంవ త్సరముల నుండి 60 సంవత్సరముల వరకు రక్తదానం చేయవచ్చు మరియు కనీసబరువు 45 కేజీస్ పైబడి ఉండాలి . పురుషుడైతే యేడాదిలో మూడు నుండి నాలుగు పర్యాయాలు, స్త్రీలు రెండు మార్లు రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాన్ని కాపాడామనే ఆత్మ సంతృప్తి కలుగుతుంది. రక్తదానం అధిక



బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి రోగాల బారిన పడకుండా కాపాడటంలో పాటు మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తదానం వలన యిటువంటి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి కావున అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.కార్ల్ ల్యాండ్ స్టీనర్ 1868 జూన్ 14న ఆస్ట్రేలియాలో జన్మించారు. ఆయన జీవశాస్త్రవేత్త మరియు వైద్యుడు. ఆయన మానవ రక్తంలో గ్రూపులను కనుగొన్నాడు. దానికి గాను ఆయనకు 1930లో శరీరధర్మ శాస్త్రానికి సంబంధించి నోబెల్ బహుమతి లభించింది. ఆయన పోలియో వైరస్ ను కనుగొన్నారు. ఆయన చేసిన సేవలకు గాను ఆయన జన్మదినమైన జూన్ 14ను ఆయన గౌరవార్ధం ప్రపంచ రక్తదాతల దినోత్సవము గా జరుపుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవీఎన్ రాజు ( విశిష్ట అతిథి ) మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జి.వి. రావు, అమ్మయ్య చౌదరి, బాలన్న, శ్రీని వాసులు, మంగళంపల్లి మూర్తి, శ్రీనివాస్, కుర్రా మహేష్, బోయిన మహేష్ యాదవ్, శ్రీ చందన, ఉమా చంద్రశేఖర్, బాలాజీ, విష్ణుప్రసాద్, జిల్ మల్లేష్, రామారావు, బసవరాజు, చప్పిడి కృష్ణ , ఫహీమ్, తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆర్టిస్ట్రీబ్రాండెడ్ జ్యువెలరీ షో ప్రారంభం

**నీలగిరి వార్తజూన్ 14 శేరి లింగంపల్లి**

కొండాపూర్ మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆర్టిస్ట్రీ షోలో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం వజ్రాభరణాలు జాతిరత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ,ఈ షో యొక్క సందేశం ఆర్ట్ ఇన్ ఎవరీ జ్యువలరీని బలపరుస్తాయి. ఈ ఆర్టిస్ట్రీ షోని ఈకార్యక్రమం లో పాల్గొన్న వినియోగదారులు శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ఆర్టిస్ట్రీ షోలో ప్రారంభించారు.ఈషోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమా హారం .మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం పార్టీ సంబరాల కోసం, ఎరా.అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి. ప్రెష్యా జాతిరత్నాభరణాల సముదాయం ఎత్నిక్స్. హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు. జోల్.అధునాతన డిజైన్లతో తేలిక పాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి. డివైన్. భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్లెట్ పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్డైమండ్స్ కొండాపూర్లో 12 జూన్ నుండి 22 జూన్, 2026 వరకు నిర్వహించబ డుతుంది. ఈఆర్టిస్ట్రీ షోశుభాకాంక్షలు సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు. అన్ని బంగారు, అన్కట్ రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 పర్సెంట్ వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30 పర్సెంట్ వరకు తగ్గింపు పొందండి మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా. తమ వినియోగదారులకు 12న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర రాళ్ల బరువు. నికర బరువు. ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి. ఆభరణాలకు జీవితకాలఉచిత నిర్వహణ. పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి అందిస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ గురించి.విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్. నేడు 445కి పైగా





షోరూములు 14 హోల్‌సేల్ యూనిట్లు. కార్యాలయాలు డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం ఆస్ట్రేలియా కెనడా యూకే యూఎస్ఏ.మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 14 దేశాల్లో బలమైన రిటైల్ నెట్‌వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్‌లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# శంకరపట్నంలో వైభవంగా చిరుతల రామాయణం:

**మానకొండూర్, జూన్14నీలగిరి వార్త**

శంకరపట్నం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న 'చిరుతల రామాయణ' ప్రదర్శనలు నేటితో ముగిశాయి. ఈ కార్యక్రమ ముగింపు సందర్భంగా ఈరోజు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని అత్యంత కన్నులపండువగా నిర్వహించారు.పురాతన కళకు ప్రాణం పోస్తూ..లింగాపూర్ గ్రామానికి చెందిన స్థానిక కళాకారులు రామాయణంలోని వివిధ ఘట్టాలలో తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రతి ఒక్క కళాకారుడు తమతమ పాత్రల్లో లీనమై, జీవం పోస్తూ ప్రదర్శన ఇవ్వడం విశేషం. మరుగున పడిపోతున్న పురాతన, జానపద కళలను బతికించుకునేందుకు లింగాపూర్ గ్రామ కళాకారులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని పలువురు గ్రామస్తులు, భక్తులు ఎంతగానో అభినందించారు.ఈ అద్భుత ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమం ప్రముఖ గురువులు, మహారాజశ్రీ అలివేలు సమ్మిరెడ్డి గ పర్యవేక్షణలో, ఆద్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. అలాగే, ఈ కార్యక్రమ విజయవంతానికి లికోడూరు తిరుపతి ప్రత్యేక పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ ప్రదర్శనలో కేవలం లింగాపూర్ గ్రామ కళాకారులే కాకుండా, పరిసర వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉత్తమ కళాకారులు కూడా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తరించి, కళాకారులను ఘనంగా సత్కరించారు.





# అందుబాటులోలేని అధికారం పక్షం- ఆందోళనలో గణపసముద్రం ముంపురైతులు

## రాళ్ల.కృషయ్య మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఘనపూర్

**నీలగిరి వార్త జూన్ 14. ఘనపూర్. వనపర్తి జిల్లా ప్రతినిధి.**

విడతలవారీగా రైతులను విభజిస్తున్న వైనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఆంధ్ర పెత్తందార్లు కాంగ్రెస్, టీడీపీ, పాలనలో గణపురం మండలం వలసలకు నిలయంగా మార్చబడ్డది పిల్ల ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ల.కృష్ణయ్య అన్నారు. ఆదివారం రోజు మండల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సాగు నీరు లేక, త్రాగునీరు లేక, బ్రతుకుదెరువు భారమై చిన్నపిల్లలను గ్రామాలలో, తాండలలో ముసలి వాళ్లపై వదిలేసి ముంబాయ్, చెన్నై, హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు పొట్టచేత పట్టుకొని వెళ్లే దయనీయమైన పరిస్థితి వుండే. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన వెంటనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సహకారంతో, ఓడించిన జనాన్ని గెలిపించాలన్న, ఆకాంక్ష తో మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి గారు, వనపర్తి రైతాంగానికి సాగునీరు అందిస్తే ఈ కరువు నుంచి కాపాడగలమని, తెలంగాణ రైతాంగనికి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తూ, రైతులకు పెట్టుబడిగా రైతుబంధు ఇస్తూ, రైతులకు అన్ని విధాల సహకరిస్తున్న కెసిఆర్ ప్రోత్బలంతో రైతులకు సాగునీరు అందించేందుకు రాత్రిళ్ళు కూడా లిఫ్ట మోటార్ల దగ్గర పడుకుని, త్వరితగతిన పనులు పూర్తి చేసి, కాలువల పనులు పూర్తిచేసే దాదాపు 35 సంవత్సరాలు ఎప్పుడు సంపూర్ణంగా అలుగు పారని గణపురం చెరువును మండుటెండా కాలంలో సంపూర్ణంగా నింపి అలుగు పారించడం జరిగింది. ఉగాది సీజన్లో చెరువు అలుగు పారడమేంటి అన్న ఆశ్చర్యంతో మహబూబ్ నగర్ నుంచి హైదరాబాదు నుంచి కవులు పాత్రికేయులు టీవీ చానల్స్ వారు వచ్చి ఎంతో గొప్పగా పేపర్లలోను టీవీలలో ను ప్రచురించడం జరిగింది. 35 సంవత్సరాలు ఎప్పుడూ అలుగు పారడం చూడని ఘనపురం రైతులు ఎంతో సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తూ అప్పటి రాష్ట్ర మంత్రి నిరంజన్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎంతో కరువుతో ఉన్న గణపురం చెరువు కింది గ్రామాలు రైతులు సంపూర్ణంగా వరి పంటను అత్యధిక దిగుబడితో పండించడం జరిగింది. ఇటువంటి గొప్ప కార్యక్రమంలో భాగంగా చెరువులో కొంతమంది రైతులకు భూములు శాశ్వతంగా ముంపునకు గురికావడం జరిగింది. ఎందరో రైతులు మా భూములు కోల్పోయినందుకు మాకు డబ్బులు చెల్లించాలని నిరంజన్ రెడ్డి గారితో ఎన్నోసార్లు కోరగా, చెరువులలో భూములు కోల్పోయిన పట్టాదారులైన రైతులకు డబ్బులు ఇప్పించే పథకం రాష్ట్ర వ్యాప్తంగా ఏ జీవోలలోను లేకపోవడం వల్ల ముంపు రైతులకు డబ్బులు ఇప్పించడం కోసం తప్పనిసరిగా గణపసముద్రం రిజర్వాయర్ గా మార్చడం జరిగింది. రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులకు అప్పుడున్న ఎకరా మార్కెట్ ధర రెండు లక్షలకు మూడింతలుగా ఆరు లక్షలు వస్తాయని నిరంజన్ రెడ్డి గారు తెలియజేశారు. కానీ రైతులకు ఆరు లక్షలు సరిపోవు అని ఎన్నోసార్లు రైతులు నిరంజన్ రెడ్డి గారితో మొరపెట్టుకోగా వారు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో ఒప్పించి తేదీ 18. 7.2023 న ప్రభుత్వ భూమి ధర మూడు లక్షల 75 వేలకు పెంచుతూ, మూడింతలుగా రైతులకు ఎకరాకు 11 లక్షల 25000 వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. దానితో పాటు బావుల డబ్బులు, బోర్ల డబ్బులు కలిపి 12 లక్షలు ఇప్పిస్తామని చట్టపరంగా హామీ ఇవ్వడం జరిగింది. అప్పట్లోనే 2023 లో వెంటనే అసెంబ్లీ ఎలక్షన్ రావడం వల్ల ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మేగారెడ్డి గారు గణపురం బస్టాండ్ ఆవరణలో ఎకరాకు 20 నుంచి 25 లక్షలు దాకా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. అలా రైతులకు అధికఆశ చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత







ఏ ఒక్కరోజు కూడా రైతులతో సమావేశం పెట్టకుండా ఎమ్మెల్యే మేగారెడ్డి గారు రైతులను పట్టించుకోకుండా సంవత్సరం నర గడిచింది. 'భూములు చెరువులో పోయే-చేతికి డబ్బులు రాకపోయే' అని నిరాశతో ఉన్న గణపురం రైతుల దగ్గరికి జులై 2025న అప్పటి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాధ్యతల్లో ఉన్న, నేటి వనపర్తి ఆర్డిఓ గారు గణపురం రైతులతో సమావేశమై అవార్డు కాఫీల పై సంతకం చేయించడం జరిగింది. అట్టి అవార్డుకు సంతకాలు చేసిన రైతులు ఎనిమిది నెలలు ఎన్నో ధర్నాలు, ఉద్యమాలు, బందులు, చేయగా కొందరికి మాత్రమే ముంపు రైతులకు డబ్బులు రావడం జరిగింది. మిగతా మరేందరో రైతులను గణపురం శివారు లో ఉన్న రైతులకు ఒక విధంగా అంతాయపల్లి శివారులో ఉన్న రైతులకు ఒక విధంగా వెంకటం పల్లి శివారులో ఉన్న రైతులకు ఒక విధంగా మహమ్మద్ హుస్సేన్ పల్లి శివారులో ఉన్న రైతులకు ఒక విధంగా ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క విధంగా సమస్యలు చూపుతూ అధికారులు రైతులను విడివిడిగా చిల్లదీస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారు. మొన్న మొన్ననే రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు పెరిగినందున నేటి వరకు అవార్డు కానటువంటి భూములకు కొత్త ధరల ప్రకారం గా ఎకరాకు 20 నుంచి 25 లక్షలు ఎమ్మెల్యే మేగారెడ్డి గారు చొరవ తీసుకొని, డబ్బులు చెల్లించాలని గణపురం ముంపు రైతుల తరపున బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాము. డబ్బులు రాని రైతులకు ఇంకా నెలలు తరబడి ఆలస్యం చేయకుండా త్వరగా కొత్తధర ప్రకారంగా ముంపు రైతులకు ఎకరాకు 20 లక్షల నుండి 25 లక్షలు వరకు డబ్బులు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము అని పిల్ల ఘనపూర్ డిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ల.కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# మెట్ పల్లి తహసిల్దార్ సంతకం ఫోర్జరీ

**మెట్ పల్లి జూన్ 14నీలగిరి వార్త:**

మెట్ పల్లి తహసిల్దార్ యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేసి అలాగే మెట్పల్లి తహసిల్దార్ ఆఫీస్ అధికారిక ముద్ర మరియు తహసిల్దార్ అధికారిక ముద్ర నకిలీవి ముద్రలను తయారు చేసి నకిలీ పత్రాలను సృష్టించిన కేసులో నలుగురు నిందితుల అరెస్టు.గత నెలలో మెట్ పల్లి తహసిల్దార్ తన యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేసి అలాగే మెట్పల్లి తహసిల్ ఆఫీస్ ముద్రలను నకిలీవి తయారు చేసి వాటి సాయంతో నకిలీ పత్రాలను తయారు చేసి వాటిని అరపేట శివారులో గల సర్వేనెంబర్ 191 భూమిలో గల 8 గుంటల భూమిని తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి నారు అని మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో తహసిల్దార్ మెట్ పల్లి ఫిర్యాదు చేసారు.ఇట్టి కేసులో ఎస్పీ జగిత్యాల ఆదేశాల మేరకు డిఎస్పి మెట్ పల్లి పర్యవేక్షణలో సిఐ మెట్పల్లి ఆధ్వర్యంలో మెట్పల్లి ఎస్సై మరియు సిబ్బంది ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి కేసులో దర్యాప్తు చేసి ఆరుగురు నిందితులను గుర్తించి వారిలో నలుగురు నిందితులు అయిన రాజుల దేవి నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేష్, పాకాల రాకేష్ లను ఈరోజు అరెస్టు చేసినాము, నకిలీ పత్రాలకు తాయారు చేయడానికి ఉపయోగించిన కంప్యూటర్ ఇతర పరికరాలు మరియు రబ్బరు స్టాంపులను సీజ్ చేసి నిందితులను నలుగురిని ఈరోజు మెట్పల్లి కోర్టులో గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగింది. ఈ కేసులో నిందితులు రాజుల దేవి నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేష్, బెజ్జారపు మధుసూదన్, పాకాల రాకేష్ మరియు అంగారి శంకర్ పరస్పరం కుమ్మక్కై నేరానికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఆరపేట శివారులోని సర్వే నెం.191/ఈలో గల వివాదాస్పద భూమిని విక్రయించేందుకు నిందితులు కుట్ర పన్నారు. భూమికి ఆబాది సర్టిఫికేట్ జారీ చేయడానికి తహసీల్దార్ కార్యాలయం నిరాకరించినప్పటికీ, డాక్యుమెంట్ రైటర్ పాకాల రాకేష్ తన కంప్యూటర్‌లో నకిలీ ఆబాది సర్టిఫికేట్ తయారు చేసి, తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ, అంగారి శంకర్ నకిలీ స్టాంపులు తాయారు చేసి నేరానికి సహకరించాడు. నకిలీ ఆబాది సర్టిఫికేట్ ఆధారంగా మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బెజ్జారపు మధుసూదన్ పేరుపై భూమిని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ వ్యవహారంలో రాజుల దేవి నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేష్ మరియు బెజ్జారపు మధుసూదన్ ఆర్థిక లాభం పొందినట్లు విచారణలో వెల్లడైంది. ప్రజలు భూముల కొనుగోలు సమయంలో సంబంధిత ప్రభుత్వ రికార్డులు, ధ్రువపత్రాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని మెట్‌పల్లి పోలీసులు సూచించారు. ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేయడం, నకిలీ ధ్రువపత్రాలు తయారు చేయడం మరియు వినియోగించడం వంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



# నేలమర్రి నుండి మాధవరం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని నేలమర్రి గ్రామ యువత కోదాడ శాసన సభ్యురాలు ఎన్ పద్మావతిరెడ్డి,కి విజ్ఞప్తి

## చినుకు పడితే రోడ్డంతా చిత్తడే"కనీసం టూ వీలర్ వాహనాలు పోవడానికి కూడా ఇబ్బందిగా మారిన రోడ్డు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 14**

మునగాల:మండల పరిధిలోని,నేలమర్రి టు మాదారం వరకు డబుల్ రోడ్డు సాంసంన్ చేయాలని నేలమర్రి గ్రామ యువత కోరారు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నేలమరి టు మాదారం రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణం చేసే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, అదేవిధంగా గౌరవనీయులైన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కి నేలమర్రి గ్రామ యువత సవిన్యంగా విన్నవించుకుంటూ,మాదారం టు నేలమరి రోడ్డుని డబుల్ రోడ్డు చేయాలని అదేవిధంగా మాదారం నుండి పెన్ పహాడ్,మండలం మాసారం వరకు డబల్ రోడ్డు చేయాలని రవాణావ్యవస్థ వెహికల్స్ మాదారం నేలమర్రి,గాజులమల్కాపురం,మాసారం, వరకు విపరీతమైన వెహికల్స్ రద్దీ పెరుగుతున్నది కావున వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని స్థానిక కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతిరెడ్డి, వెంటనే డబల్ రోడ్డు చేయాలని టెండర్లు వేసి వెంటనే పనులు జరపాలని,నేలమరి గ్రామ యువత కోరుతున్నారు,ఈకార్యక్రమంలో బచ్చలకూర రాంబాబు,బచ్చలకూర సికిందర్, బచ్చలకూర సురేందర్, బచ్చలకూర వెంకటేశ్వర్లు, రాంపంగు వెంకన్న, ఆటో గోపి, చిట్యాల వెంకన్న, బచ్చలకూర సుజిత్, బచ్చలకూర ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు తైక్వాండో దోహదం

- పటాన్ చెరువు సేయింట్ జోసెఫ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రెవెన్యూ ఫాదర్ పసల జోసఫ్ బాబు, 5వ డాన్ తైక్వాండో మాస్టర్ మనోహర్

- తైక్వాండో క్రీడాకారులకు మెడల్స్, బెల్ట్ అందజేత

**తాండూరు, జూన్ 14 :**

బాలబాలికల స్వీయ ఆత్మరక్షణకు తై క్వాండో ఎంత గానో ఉపయో గపడుతుందని పటాన్ చెరువు సేయింట్ జోసెఫ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రెవెన్యూ ఫాదర్ పసల జోసఫ్ బాబు, 5వ డాన్ తైక్వాండో మాస్టర్ మనోహర్ అన్నారు. ఆదివారం పటాన్ చెరువు సేయింట్ జోసెఫ్స్ హై స్కూల్ లో ప్రిన్సిపల్ రెవెన్యూ ఫాదర్ పసల జోసఫ్ బాబు ఆధ్వర్యంలో మాస్టర్లు రాజు,సురేష్ తైక్వాండో క్రీడాకారు లకి కలర్ బెల్ట్, బ్లాక్ బెల్ట్, మేడల్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 5వ డాన్ తైక్వాం డోమాస్టర్ మనోహర్ హాజరైనారు.గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ క్రీడాకారులకు తైక్వాం డోలోమాస్టర్లు రాజు, సురేష్ మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ విభాగంలో కిక్స్, త్రోస్, లాక్స్, జూడో, ఫ్లైయింగ్ కిక్స్ శిక్షణ ప్రతి నిత్యం ఇస్తున్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు విద్యతోపాటు ఆత్మరక్షణ విద్య అత్యంత ప్రధానమ న్నారు. ఈ తైక్వాండో ద్వారా స్వీయరక్షణతో పాటు మానసిక ధృఢత్వం, శారీరక వికాసం, క్రమశిక్షణ, ఆత్మ స్థైర్యం పెంపొందు తాయన్నా రు. అంతకుముందు 5వ డాన్ తైక్వాండో మాస్టర్ మనోహర్ ని మాస్టర్లు రాజు, సురేష్ లు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో బ్లాక్ బెల్ట్ క్రీడా కారులు యస్వంత్, విశృతి, విహాన్, పూర్ణిక, శిరీష, విహిక రెడ్డి, నీదీష్ రెడ్డి,వర్ధిత్, శేషా పవర్, రాథోడ్ నరేష్,తైక్వాండో క్రీడా కారులు, క్రీడాకారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త :**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కవాడిపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2003 -2004 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు కుల్దీప్ కుమార్, అశోక్ కుమార్, చంద్రకాంత్, పాల్గొన్నారు. వారిని విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని, ఆనందంగా గేమ్స్ ఆడుకోవడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థులు ప్రదీప్, రాము ,బాలకృష్ణ, రవి, రాము గుప్త ,రాజు కుమార్, శ్రావణ్ కుమార్, ఆనంద్, మహేష్ ,రాజేందర్ రెడ్డి, సారయ్య పాల్గొన్నారు.



# నిందితుడు ఎండీ గౌస్‌ను కఠినంగా శిక్షించాలి కోదాడ రజక సంఘం డిమాండ్.

## బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 14**

మునగాల:?ఖమ్మంలో మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి, అనంతరం భవనంపై నుంచి కిందికి తోసేసిన నిందితుడు ఎండీ గౌస్‌ను తక్షణమే కఠినంగా శిక్షించాలని కోదాడ రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో రజక సంఘంనాయకులు అత్యవసరంగా సమావేశమై బాలికపై జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండించారు.?ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ,బలహీన వర్గాలకు చెందిన సదరు బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టడం దారుణమన్నారు.ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారిని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పరామర్శించాలని కోరారు. బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,వారికి న్యాయం జరిగేంతవరకు రజక సంఘం పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈసమావేశంలో రజక సంఘంనాయకులు పిల్లుట్ల కృష్ణయ్య, సట్టు నాగేశ్వరరావు, దాచేపల్లి స్వామి, పిల్లుట్ల శ్రీను, సట్టు ఎల్లయ్య, వీరయ్య, కోటయ్య, రేపాకుల రాంబాబు, నాగేంద్ర, లింగయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త:**

మండల పరిధిలోని బండ రావిరాల, చిన్న బండరావిరాల గ్రామాల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 268 లో 494 ఎకరాల విస్తీర్ణంలో ప్రజా జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఏకో టౌన్ పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 15 గ్రామాల ప్రజలు భారీ నిరసన చేపట్టారు. గువ్వలేటి గ్రామ ఎక్స్ రోడ్ నుంచి సద్దుపల్లి చౌరస్తా వరకు సుమారు 5 కిలోమీటర్లు మేర పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న రావిరాల సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో గ్రామస్తులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గో బ్యాక్ ఎకో టౌన్ డంపింగ్ యార్డ్ అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో క్రషర్ మిషన్స్ ఏర్పాటుతో వాయు కాలుష్యం, జల కాలుష్యంతో వాతావరణ కాలుష్యం తో ప్రజల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏకో టౌన్ నిర్ణయాన్ని వెనకకు తీసుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# టీడీపీ కార్యకర్తలే వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి

**మంత్రాలయం, జూన్ 14 నీలగిరి వార్త**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో గత రెండు రోజుల క్రితం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి నివాసం దగ్గర మాధవరంలో వైసీపీ టీడీపీ మధ్య జరిగిన ఘర్షణ జరిగింది ఈ సందర్భంగా వైసీపీ నేత ప్రదిప్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున మా వైసీపీ కార్యకర్తలు ప్రోగ్రాంకు వెళ్తుంటే మీ వాళ్ళు ఓర్వలేక రోడ్డు మీద వెళ్తుంటే ఒక వాహనం మోటార్ సైకిల్ ను నిప్పు తగలబెట్టి బూడిద చేశారు.ఇంత దాడులు చేసిన మీ వాళ్లను ఖండించ కుండా సమర్థిస్తూ మళ్లీ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి పై ఆరోపణలు చేస్తు మీ వైసీపీ కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో టీడీపీ ఇంచార్జి నివాసం ముందు వెళ్తున్నాము కదా అక్కడ టీడీపీ కార్యకర్తలు ఉంటారని మనం సమన్యాయం పాటించాలని మీకు తెలియద 60 సంవత్సరాలు వచ్చాయి కదా ఆ మాత్రం తెలియదని ఎమ్మెల్యే పై ఆరోపణ చేశారు కదా బాలనాగి రెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందిన వ్యక్తి ర్యాలీ వెళ్తున్నప్పుడు మీ కార్యకర్తలుకు నాయకులుకు సమన్యాయం పాటించాలని తెలయద అని వైసీపీ నేత ప్రదిప్ రెడ్డి మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే స్పందించిన మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

**మంత్రాలయం,జూన్ 14 నీలగిరి వార్త**



మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు రిజర్వాయర్ కు ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున వర్షం నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో రిజర్వాయర్ కట్టకు రెండు మూడు చోట్ల గండి పడింది. విషయం సామాజిక మాధ్యమాల్లో మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి,మండల ఇంచార్జి సి.వి. విశ్వనాథ్ రెడ్డి ని అక్కడికి పంపి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వెంటనే గండి పూడ్చి వేతకు అవసరమైన ఇటాచీ, ట్రాక్టర్లను ఏర్పాటు చేయించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సి.వి. విశ్వనాథ్ రెడ్డి ని వారు ఆదేశించారు. ఈయన తో పాటు ఎల్లెల్సీ అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ సందేశం...

**నీలగిరి వార్తజిల్లా ప్రతినిధి నల్లగొండ జూన్ 14**

ప్రియమైన విద్యార్థులారా,నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న మీ అందరికీ నల్గొండ జిల్లా పోలీసు శాఖ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తోంది. ఈ విద్యా సంవత్సరాన్ని ఉత్సాహం క్రమశిక్షణ మరియు బాధ్యతతో ప్రారంభించి విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ విద్యా ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా, మీ భద్రత మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుచేయాలను కుంటు న్నాను. రోడ్డు భద్రత : మీ భద్రత పాఠశాల/ కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రారంభమవుతుంది. పాఠశాల లేదా కళాశాలకు వెళ్లేటప్పుడు మరియు తిరిగి వస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించండి. రెండు చక్రాల వాహనాలపై ప్రయాణించే సమయంలో మీ తల్లిదండ్రులు లేదా సంరక్షకులు హెల్మెట్ ధరించేలా, నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించేలా వారికి గుర్తు చేయండి. మొబైల్ ఫోన్ల వంటి దృష్టి మళ్లించే అంశాలను ఉపయోగించవద్దు. గుర్తుంచుకోండి

**" రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత".**

**సైబర్ భద్రత మరియు ఆన్లైన్ మోసాల నుండి రక్షణ :**

నేటి డిజిటల్ ప్రపంచంలో సాంకేతికత విద్య కోసం అపారమైన అవకాశాలను అందిస్తున్నప్పటికీ కొన్ని ప్రమాదాలను కూడా కలిగిస్తుంది. ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండండి. మీ వ్యక్తిగత సమాచారం పాస్వర్డ్లు, ఫొటో లు, బ్యాంకింగ్ వివరాలు లేదా ఇతర గోప్యమైన సమాచారాన్ని ఎప్పుడూ ఆన్లైన్లో ఎవరికీ పంచుకోవద్దు. అనుమానాస్పద సందేశాలు, అపరిచితుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టట్లు, మోసపూరిత లింకులు, నకిలీ ఆఫర్లు పట్ల జాగ్రత్తగా ఉండండి. ఏదైనా అనుమానాస్పద ఆన్లైన్ కార్యకలాపం కనిపిస్తే వెంటనే మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం లేదా సైబర్ హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వండి. మాదకద్రవ్యాలు మరియు హానికర పదార్థాలకు దూరంగా ఉండండి. మాదకద్రవ్యాలు, పొగాకు, మద్యం మరియు ఇతర హానికర పదార్థాల వినియోగం మీ ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్ లక్ష్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చెడుప్రభావాలు మరియు తోటి స్నేహితుల ఒత్తిడికి లోనుకాకండి.



మీకు అసౌకర్యంగా అనిపించే పరిస్థితులు ఎదురైతే మీ తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పొందండి. ఆరోగ్యకరమైన మనస్సు మరియు శరీరమే విజయవంతమైన జీవితానికి పునాది. మీ సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిని గౌరవించండి. ఇతరులను బాధించే ఆటపట్టించడం, వివక్ష లేదా ఏ విధమైన అనుచిత ప్రవర్తనను నివారించండి. చదువు, వ్యాయామం, వినోదం మరియు తగిన విశ్రాంతి కలిగిన సమతుల్య దినచర్యను పాటించడం ద్వారా మీ శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోండి. ఈ విద్యా సంవత్సరాన్ని మీరు ఆసక్తి సంకల్పం, నిజాయితీ మరియు ఉత్సాహంతో స్వాగతించాలని కోరుకుంటున్నాను. పెద్ద కలలు కనండి, కష్టపడి పనిచేయండి, సవాళ్లను స్వీకరించండి. 1098 - చైల్డ్ హెల్ప్ లైన్, 100/112 సమగ్ర అత్యవసర స్పందన సేవ, 1930 - సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ మరియు 8712670266 - నల్లగొండ జిల్లా మాదకద్రవ్యాల నిర్మూలన హెల్ప్ లైన్.

**శుభాకాంక్షలతో,(శరత్ చంద్ర పవార్, ఐపీఎస్)పోలీస్ సూపరింటెండెంట్, నల్గొండ జిల్లా,నల్గొండ జిల్లా (తెలంగాణ)**

# ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





మియాపూర్ నీలగిరి వార్త ..

మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం నాడు ఆర్ వి అవనీంద్ర గేటెడ్ కమ్యూనిటీ లొ 18వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఎమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు .ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ, 2డి ఎకో క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్ మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రయాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, శ్రీనివాస్, ప్రసాద్, ఆర్ వి అవనీంద్ర అసోసియేషన్ సభ్యులు సంపత్ , పి వి చంద్ర శేఖర్, శ్రీ బాలాజీ నారాయణ , నవీన్ కుమార్, డి. శివ కోటేశ్వర రావు, ఏం. పార్థసారథి, తదితర సభ్యులు పాల్గొన్నారు, లాగార్డేనియా అపార్ట్మెంట్ సభ్యులు ప్రసాద్, ప్రవీణ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు,పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 286 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యులకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ అందుబాటులో ఉంటారు అని తెలిపారు.

## వడ్డెరులను డి ఎన్ టి లో చేర్చినందుకు సి ఎం చిత్ర పటానికి పాలాభిషేకం.

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

శేర్లింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో ఆదివారం రోజున వడ్డెరులను విముక్త జాతులు (డి ఎన్ టి) లో చేర్చినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. వడ్డెర్లను డి ఎన్ టి లో చేర్చడానికి ఎంతో కృషి చేసిన మరియు ముఖ్యమంత్రి ని అదేవిధంగా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ని ఎన్నోసార్లు కలిసి వారిని ఒప్పించి వడ్డెరలను డి ఎన్ టి లో చేర్చడానికి ముఖ్య పాత్ర వహించిన తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.సన్మాన అనంతరం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మా వడ్డెరులను డిఎన్టి నుండి తొలగించి వడ్డెరలకు ద్రోహం చేసిందని, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తిరిగి వడ్డెరులను డి ఎన్ టి లో చేర్చడం వడ్డెర జాతికి చేసిన గొప్ప న్యాయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర లక్ష్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జెరిపేటి సత్యనారాయణ రాజు , వడ్డెర సంఘం గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య , గన్ను దెబ్బ రాష్ట్ర ముఖ్య సలహాదారు డా. ఓర్సు కృష్ణయ్య , రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు లక్ష్మీనారాయణ , మక్కల పెంటేష్ , దండగల రాములు , గోగుల శ్రీశైలం , గోగుల సతీష్ కుమార్ , ఈశ్వరయ్య , రాజు, దండవుల నాగరాజు , మల్లేష్ , కిరణ్ , మారి , రాములు తదితరులు పాల్గొన్నారు.





# దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## పెద్దపీట: రెండు గ్రామాల్లో భారీ విరాళాల అందజేత





నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

నందిగామ/కొందుర్గు, జూన్ 14, 2026:ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాల అభివృద్ధికి విశేష సహకారం అందిస్తున్నారు. తాజాగా నందిగామ మరియు కొందుర్గు మండలాల్లోని రెండు దేవాలయాల అభివృద్ధికి ఆయన భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

బండోనిగూడలో గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి రూ. 3.50 లక్షలు:నందిగామ మండలం బండోనిగూడలో నూతనంగా నిర్మించిన గుంటి మల్లన్న స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు మరియు విగ్రహ ప్రతిష్ఠాపన కోసం సుమారు రూ. 3.50 లక్షల విలువైన సామగ్రిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందజేశారు. ఈనెల 17న జరగనున్న ఆలయ ప్రారంభోత్సవానికి రావాలని గ్రామస్తులు ఆయనను ఆహ్వానించారు.చిన్న ఉమెంత్యాలలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు రూ. 50,000:కొందుర్గు మండలం చిన్న ఉమెంత్యాల గ్రామంలో ఈనెల 17, 18 తేదీలలో జరగనున్న మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మరియు ఆలయ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ. 50,000 విరాళాన్ని గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా గ్రామస్తులు ఆయనను కోరారు.?తమ గ్రామాల అభివృద్ధికి, దేవాలయాల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేస్తున్న కృషిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, పాఠశాలల యాజమాన్యాలకు శుభాకాంక్షలు - త్రిమూర్తులు పొన్నాడ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :



నేటి నుండి ప్రారంభం కానున్న 2026-27 విద్యా సంవత్సరానికి అన్ని పాఠశాలల యాజమాన్యాలకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి లయన్ డా. పొన్నాడ త్రిమూర్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి నూతన ఆశయాలు, లక్ష్యాలు, అవకాశాలను తీసుకురావాలని కోరుకుంటున్నాము. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామనీ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలకు, ప్రతి విద్యార్థికి విజయవంతంగా, ఫలవంతంగా ఉండాలని ఆశిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ లో మొక్కలు నాటే కార్యక్రమం..





### పాల్గొన్న పి ఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ , కొండాపూర్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

కొండాపూర్ డివిజన్ పరిధిలోని జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, జనార్ధన్ హిల్స్ కాలనీ పార్క్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ,పార్క్ ను సుందర శోభితవనంగా తీర్చిదిద్దుతామని ,కాంక్రీట్ కిరణ్యం లో పార్క్ లు ఎంతగానో తోడ్పడతాయి అని, కాలనీ వాసులకు చక్కటీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, పార్క్ లో సేదతిరడానికి మరియు వాకింగ్ కు వచ్చే కాలనీ వాసులకు, ప్రజలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఆటవిడుపు స్థలంగా ఉపయోగపడుతుంది అని, పార్క్ ను అందరూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా మొక్కలు నాటాలని ,మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని,మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలిఅని, ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని ,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఏం నారాయణ రావు, జీ. వెంకటరమణ, డి.ఆర్. సుధాకర్, బీ. రామకృష్ణ రాజు, రత్న, కుముదిని, రష్మీ, రాధిక, కృష్ణ రావు, శ్రీ లక్ష్మి, యశ్వంత్, అబ్దుల్ కరీం, రాహుల్, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థానీ మహిళ మండలి ఆధ్వర్యంలో రక్తదానం

తాండూరు, జూన్ 14

ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజస్థానీ మహిళ మండలి ఆధ్వర్యంలో రక్త ధానం చేశారు. ఆదివారం తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ మండలికి చెందిన 12 మంది సభ్యులు రక్తదానం చేసి సామాజిక సేవలో తమ ప్రత్యేకతను చాటుకున్నారు.ఈ సందర్భంగా రాజస్థానీ మహిళ మండలి అధ్యక్షురాలు కిరణ్ సార్డా మాట్లాడుతూ మహిళలు ఇంటి బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు సమాజ సేవలో కూడా ముందుంటారని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో యువతులు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.



# సేవే లక్ష్యం -- ప్రజల ఆరోగ్యమే ధ్యేయం..

### ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ సేవలను అందించడం మందలపు సాయిబాబు చౌదరి ప్రత్యేకత...

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీలోని డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం పార్క్ వద్ద, గతంలో శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన బీపీ మిషన్ పరికరం చెడిపోవడంతో గత ఒక సంవత్సరంగా ప్రజలకు ఉపయోగపడకుండా ఉంది. ప్రజల అవసరాన్ని గుర్తించిన మందలపు సాయిబాబు చౌదరి, శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ యాజమాన్యంతో మాట్లాడి, కొత్త బీపీ మిషన్ పరికరాన్ని తెప్పించి తిరిగి ఏర్పాటు చేయించడం ఎంతో అభినందనీయమైన విషయం."ప్రజా సేవ అంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించేది. ప్రజల ఆరోగ్యాన్ని తన బాధ్యతగా భావించి, పనిచేయకుండా ఉన్న బీపీ మిషన్‌ను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మందలపు సాయిబాబు చౌదరి సేవా దృక్పథానికి నిదర్శనం.""సమాజానికి ఉపయోగపడే ప్రతి చిన్న పని కూడా గొప్ప సేవే. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, అవసరమైన చోట వెంటనే స్పందించి సేవలను అందించడం మందలపు సాయిబాబు చౌదరి ప్రత్యేకత."ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి హృదయపూర్వక అభినందనలు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు...

# పాఠశాలల పునః ప్రారంభానికి సర్వం సిద్ధం..

### పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అన్నిటిని పాఠశాల స్థాయిలో చేరివేత పూర్తి..

### సీఎం బ్రేక్ ఫాస్ట్ అండ్ మిల్క్ మొదటి దశలో మూడు పాఠశాలల్లో ప్రారంభం.

### మండల విద్యాధికారి రవీందర్ రాజు

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**

పాఠశాలల పునః ప్రారంభానికి సర్వం సిద్ధం. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అన్నిటిని పాఠశాల స్థాయిలో చేరివేత పూర్తి, మండలంలో సీఎం బ్రేక్ ఫాస్ట్ అండ్ మిల్క్ మొదటి దశలో మూడు పాఠశాలల్లో ప్రారంభం. పాఠశాలల్లో పరిశుభ్రత మంచినీరు టాయిలెట్స్, కిచెన్ నిర్వ హణపై ప్రత్యేకమైన శుద్ధ ఎన్రోల్మెంట్ పెంపు కై ప్రత్యేకమైన చొరవ, ఈ సంవత్సరం ఒకటి నుంచి ఐదో తరగతికి కాకుండా 6 నుంచి 10వ తరగతికి కూడా వర్క్ బుక్స్. త్వరలో కొత్త డిజైన్లతో యూనిఫార్మ్ పంపిణీ విద్యా సంస్థల ప్రారంభం నుంచే విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేకమైన శ్రద్ధ .. 2026-2027 విద్యా సంవత్సరానికి పాఠశాలన్నీ పునః ప్రారంభం కాబోతున్నాయి. ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి రవీందర్ రాజు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులతో సమావేశాలు నిర్వ హించి ఈ విద్యా సంవత్సరానికి సంబం ధించిన సంసిద్ధతను సమీక్షించడం జరిగి ంది. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల కు కావాల్సిన పాఠ్యపుస్తకాలను నోట్ పుస్తకాలను పాఠశాల స్థాయి వరకు చేర్చి విద్యార్థులకు 15వ తేదీ నుంచి అందజేయడానికి సంసిద్ధంగా ఉంచడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్, పాలు అందజేసే మొదటి దశ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి మండలంలో మూడు పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి , మండల ప్రాథమిక పాఠశాల కూకట్ పల్లి బాలికలు, మండల ప్రాథమిక పాఠశాల కుకట్ పల్లి బాలుర, 15వ తేదీ నుంచి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా పాఠశాల ఆవరణలో తరగతిలో పరిశుభ్రత కిచెన్ షెడ్ ఎం డీ ఎం నిర్వహణ కావాల్సిన పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు తాగునీరు మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఒకటి నుంచి ఐదో తరగతి కే కాకుండా ఆరు నుంచి పదవ తరగతి వరకు కూడా వర్క్ బుక్స్ ను ప్రభుత్వం పంపిణీ చేయబోతోంది. అదేవిధంగా నూతనంగా డిజైన్ చేయబడిన యూనిఫార్మ్ ని కూడా త్వరలో పంపిణీ చేయబోతున్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థుల ఎన్రోల్మెంట్, అభ్యసన సమస్యలపై ప్రత్యేక



శ్రద్ధ తీసుకోబోతున్నట్లు మండల విద్యాధికారి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అందరూ కూడా అనుమతులు లేకుండా పాఠశాలలు లేదా తరగతులు నిర్వహించకూడదని, విద్యార్థుల చైల్డ్ సేఫ్టీ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.

# ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘానికి నూతన అధ్యక్షుడిగా కొంగారి శివానందు ఏకగ్రీవంగా ఎన్నిక..

### ప్రతి కుటుంబానికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తా.. కొంగారి శివానందు

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌లో మాదిగ సమాజ అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేస్తున్న మాదిగ సంక్షేమ సంఘానికి నూతన అధ్యక్షుడిగా కొంగారి శివానందు (నందు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డివిజన్ పరిధిలో నిర్వహించిన సంఘం ప్రత్యేక సమావేశంలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ఆయన పేరును ప్రతిపాదించి అధ్యక్ష పదవికి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న శివానందు నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సంఘం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగారి శివానందు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని ప్రతి కుటుంబానికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తానని, సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. సమావేశంలో ఫతేనగర్ డివిజన్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు, పెద్దలు, యువకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు...



# జగ్గంపేటలో పేదలకు ఆపన్నహస్తం: సీఎంఆర్ఎఫ్ కింద రూ.6.90 లక్షల చెక్కులు పంపిణీ చేసిన.. జ్యోతుల నవీన్





**జగ్గంపేట నీలగిరి వార్త కాకినాడ జిల్లా,**

**జగ్గంపేట జూన్ 14:**

జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ జోరుగా సాగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ.6,90,766 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు , నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో వైద్యం చేయించుకుని ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరయ్యాయని తెలియజేశారు. ఆదివారం జ్యోతుల నవీన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశామని తెలియజేశారు. వైద్య ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న వారు ఎవరైనా సరే సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని మణిబాబు పేర్కొన్నారు. అర్హుల దరఖాస్తులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కార్యాలయంలో స్వీకరిస్తామని, వెంటనే ప్రభుత్వానికి పంపి సాయం అందేలా చూస్తామని స్పష్టం చేశాడు. అనారోగ్యంతో కుంగిపోయిన పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పెద్ద ఊరటనిస్తోందని, ప్రభుత్వ సాయాన్ని సకాలంలో అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, రేఖ బుల్లి రాజు, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, పీలా మహేష్, నండ్ల చిరంజీవి, పోతాబత్తుల శ్రీను, గల్లా శ్రీను, భవన పోసియ్యా , కరణం బోరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట నీలగిరి వార్త**

కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఆదివారం ఉదయం జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు ఆధ్వర్యంలో జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ గారు హాజరై సైకిల్ ర్యాలీని ప్రారంభించారు..ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ తిరుపతిరావు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్ఐ సతీష్ కుమార్ వారి యొక్క సిబ్బందితో సైకిల్ ర్యాలీ ద్వారా జగ్గంపేటలోని మెయిన్ రోడ్ , గ్రామాలగుండా పర్యటించారు. ఫిట్ ఇండియా' సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజలకు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మరియు శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించారు.




# భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల సందర్భంగా ఘనంగా అన్నదానం





### గాంధీ ఆస్పత్రి ఎదుట వెయ్యి మందికి చికెన్ బిర్యానీ పంపిణీ

**నీలగిరి వార్త . ప్రతినిధి సికింద్రాబాద్, జూన్**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి ఎదుట ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది నిరుపేదలు, అన్నార్తులు, ఆస్పత్రికి వచ్చిన బాధితులు మరియు వారి సహాయకులకు చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గుప్తా మాట్లాడుతూ,భట్టి విక్రమార్క ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడని కొనియాడారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని,శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండా లని ఆకాంక్షించారు. రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేసే అవకాశాలు కలగాలని ప్రార్థించారు.

**ఆర్యవైశ్య సమాజానికి అండగా నిలిచిన నాయకుడు**

ఆర్యవైశ్య సమాజానికి ఎలాంటి ఆపద వచ్చినా భట్టి విక్రమార్క ముందుండి సహాయ సహకారాలు అందించారని గుప్తా పేర్కొన్నారు.సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో చొరవ చూపడమే కాకుండా,వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి సంఘ సభ్యులకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయాన్ని అందించారని గుర్తుచేశారు.సంక్షేమ కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తిత్వంఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో భట్టి విక్రమార్క ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని ఆయన అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్నారని తెలిపారు.

**ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్ష**

భట్టి విక్రమార్కకు భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, ఆయన కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని జగదీశ్వర్ గుప్తా కోరుకున్నారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను సేవా దృక్పథంతో నిర్వహించడం విశేషమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు ,సామాజిక కార్యకర్తలు,అభిమానులు మరియు సేవా కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి మహాప్రభో

## ప్రభుత్వానికి ఆ వృద్ధ దంపతులు వేడుక.

## తలదాచుకునేందుకు నీడ లేదు.ఆ వృద్ధ దంపతులను ఆదుకునేది ఎవరు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల్ ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ఇరుమ లక్ష్మి-రాజయ్య ఆ వృద్ధ దంపతుల బతుకుచిత్రం చూస్తే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. అది ఇల్లు కాదు మూడు కర్రల మధ్యన కట్టిన ప్లాస్టిక్ తాటిపత్రి కాస్త గట్టిగా గాలి వీచిన ఎగిరిపోయే ఆ ప్లాస్టిక్ కవర్ కిందే ఆ వృద్ధ దంపతుల ప్రపంచం నడుస్తుంది. ఒకవైపు కడు పేదరికం. మరోవైపు రోగాలమయమైన వృద్ధాప్యం వెంటాడుతున్న. తల దాచుకోవడానికి కనీసం ఒక చిన్న గూడు కూడా లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఆకలి తీర్చే బడి. బడి ఆవరణను ఊడుస్తూ. వయస్సు పై పడటంతో వీరికి కూలి పన్నులు చేసే ఓపిక లేదు. వీరికి తోడుగా ఒక మనవరాలు ఉంది. ఆ పాప బాధ్యత కూడా ఈ వృద్ధులపైనే పడింది. ఆ గ్రామంలోని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజనమే ఈ వృద్ధ దంపతులకు ఆకలి తీరుస్తుంది. ప్రతిరోజు ఉదయాన్నే లేచి ఆ బడి ఆవరణను ఊడుస్తూ కాలం గడుపుతున్నారు. సొంతగా ఒక చిన్న గూడు కట్టుకోవాలని ఉన్న రూపాయి తీసి రూపాయి పెట్టి స్థోమత వీరికి లేదు. అందుకే ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తారేమో అని వారి ఆశగా కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే ఎలాగో డబ్బులు వస్తాయి ఆ వచ్చే డబ్బులను నమ్ముకొని. ఎవరైనా పెద్దమనసున్న దాతలు ముందుకు వచ్చి ఒక్క రూపాయి అయినా సాయం చేయకపోతారా? ముందుకు వచ్చి మాకు ఒక చిన్న గది అయినా కట్టించి ఇవ్వకపోతారా. అనే ఆశ ఆ వృద్ధ దంపతులను ప్రతిక్షణం వెంటాడుతోంది ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయిస్తే ఆ డబ్బులతో ఎవరైనా పుణ్యాత్ములు ముందుకొచ్చి ఆ వచ్చే నిధులతో మాకు ఒక గది అయినా పూర్తి చేసి ఇస్తే. ఈ తాటిపత్రి నరకం నుంచి బయటపడి ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటాం అంటూ ఆ వృద్ధులు కన్నీళ్ళతో వేడుకుంటున్నారు.



# సోషల్ మీడియాలో చలామణి అవుతున్న సదరం క్యాంప్ తేదీల పోస్టర్ తప్పుడుది

## జిల్లా డి ఆర్ డి ఓ స్పష్టీకరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సోషల్ మీడియాలో "జూన్ 14, 15, 21, 22 తేదీలలో జిల్లా ఆస్పత్రి, కామారెడ్డిలో సదరం క్యాంపులు" అని ప్రచారంలో ఉన్న పోస్టర్ అధికారికమైనది కాదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి స్పష్టం చేశారు.ఇది తప్పుడు సమాచారమని, ప్రజలు ఎవరూ కూడా ఇలాంటి పోస్టర్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. అధికారిక సమాచారం ఇలా మాత్రమే అందుతుంది:సదరం క్యాంపుల తేదీలు, స్థలం, సమయం వివరాలను దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరుకు మాత్రమే ూమీూ ద్వారా మరియు నేరుగా ఫోన్ కాల్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది.ఇలాంటి తప్పుడు సమాచారాన్ని సృష్టించి, ప్రచారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి ఆర్ డి ఓ హెచ్చరించారు.ప్రజలు అధికారిక సమాచారం కోసం మాత్రమే వేచి ఉండాలని, ఎలాంటి అనుమానాలుంటే జిల్లా డిఆర్డిఏ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# ఎరుకల హక్కులపోరాట సమితి జాతీయ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిది**

కరీంనగర్ జిల్లాలో ఘనంగా వారి జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి ఎరుకల ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజిలి శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బిజిలి శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి బిజిలి శ్యామ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఎరుకల మహిళా సమాఖ్యకరీంనగర్ జిల్లాఅధ్యక్షురాలు కుతాడి జ్యోతి ఎరుకుల హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కుతాడి తిరుపతి కోకన్వీనర్ కేంసారం తిరుపతి ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి మాట్లాడుతూ.. వలిగి ప్రభాకర్ నిరంతరం జాతి కోసం 30 సంవత్సరాలుగా అహర్నిశలు కష్టపడి జాతి ఐక్యత కోసం జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తి అని జాతికి గౌరవం తెచ్చిన వ్యక్తి పేర్కొన్నారు.



# ప్రాజెక్టుల అంశంపై అసలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అవగాహన ఉందా.. ప్రాజెక్టులు పూర్తి చేసింది ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా...

## వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రెస్ మీట్...

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిన్నటి రోజున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం అయ్యింది . భారీ సంఖ్యలో హాజరైన మా కార్యకర్తలను చూసి భయం పుట్టుకుంది... ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాస్త అవగాహనతో మాట్లాడితే ఇంకా బాగుండేది... మా పార్టీ మీటింగ్ అయినా కొన్ని గంటలకే ప్రెస్ మీట్ పెట్టి విమర్శలు చేయడం మొదలుపెట్టిండు...

ప్రాజెక్టుల అంశంపై అసలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అవగాహన ఉందా.. ప్రాజెక్టులు పూర్తి చేసింది ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా...

కలికోట సూరమ్మ ప్రాజెక్టు కు చుక్క నీరు పోతలే... 6 మోటార్లు వున్నా. మసీపూసి మారేడుకాయ, చేయాలన్న తపన ఆది శ్రీనివాస్ ది... రైతులను తప్పుదోవ ఎందుకు పట్టిస్తున్నారు...

మెడిగడ్డ రాజకీయం బందు చేసి... ప్రజలకు మేలు చేయండి.. నిన్నటి బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనంలో జీవన్ రెడ్డి చెప్పింది ప్రతీది వాస్తవం.. పరిశీలన మళ్ళొసారి చేసుకోండి. ప్రాజెక్టులకీ జీవం పోసిందే కేసీఆర్.. ప్రాజెక్టుల అంశం పై అవగాహనా లేకుండా మాట్లాడితే. అవహేళన అవుతారు వేములవాడ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అంటున్నారు... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసాం. గుడిని చెడగొడుతున్న ఘనత మీకే దక్కుతుంది ఆది శ్రీనివాస్. ఒక్కసారి యాదాద్రి వెళ్లి ఎలా నిర్మాణం చేసామో చూసి రండి.... బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి కి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి, బాధితులకు న్యాయం చేసి.. పనులు ప్రారంభిస్తే... ఇప్పటికి బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు అక్కడే ఆగాయి... మీ ఆరు గ్యారెంటీలో యువ వికాసం గ్యారెంటీ ఏమైంది. మీరిచ్చిన పథకాల్లో, ఒక్కోటి పక్కన పడుతుంది.... రైతు భరోసా10 వేలు ఇస్తా అన్నారు... పట్టాదారునితో పాటు కౌలుదారునికి కూడా ఇస్తా అన్నారు... ఏమైంది.. మీ అసమర్థత ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...... ఉద్యమకారులకు ఇస్తా అన్న భూమి.. ఎప్పుడు ఇస్తారో కాస్త మీరు ప్రజలకు చెప్పండి.విషయ పరిజ్ఞానతో మాట్లాడితే బాగుంటుంది.... 114 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఎప్పుడు కంప్లిట్ చేస్తారు.. ముమ్మరంగా పనులు ప్రారంభం చేసాం అన్నారు.... ఇప్పుడు ఆ పనులు అక్కడే నిలిచిపోయాయి..బండి సంజయ్... ఆది శ్రీనివాస్ మీరు శంకుస్థాపన కార్యక్రమం కు వెళ్లారు కదా... ఆ ఏరియా లో ఓ ఫార్టిలైజర్ షాప్ ఏర్పాటు చేయండి... రైతులకు న్యాయం చేయండి... రైతులు అరిగోసలు పడుతున్నారు... రుద్రంగి గ్రామంలో ఇప్పటికి కళ్ళాల్లో వడ్లు నిలుగుతున్నాయి.. ఎప్పుడైనా కనీసం కళ్ళాలోకి వెళ్లిన పరిస్థితి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు లేదు... మీ సొంత గ్రామంలో 30 పడకల ఆసుపత్రి ప్రారంభం కాకపాయే.. ప్రజలకు సమాధానం చెప్పండి. మీ ప్రణాళిక ఎక్కడుంది...సెస్ ను రద్దు చేశారు.. థర్డ్ సిస్టమ్ ఎందుకు. సోలార్ సిస్టమ్ తో 24 గంటల కరెంట్ ఎలా ఇస్తారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు చెబుతున్నారు... అభివృద్ధి కూడా జరిగింది.. ఆ విషయం ఎందుకు మాట్లాడటం లేదు.. ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ .





మేధావి అనుకుంటున్నారు.. కంటెంట్ లేకుండా కేసిఆర్, ను తిట్టడం పనిగా పెట్టుకున్నావా?..మంత్రి పదవి కోసం తాపత్రయం, ఆరాట పడుతున్నారు.. మీకు మంత్రి పదవి రావాలని కోరుకుంటున్న... వేములవాడ కు నిధులు తేవాలని కోరుకుంటున్న... కానీ అబద్దాలు చెప్పకు.. ప్రజలను మోసం చేయకు.....వేములవాడ అభివృద్ధి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగింది. కాంగ్రెస్ అభివృద్ధి ప్రెస్ మీట్ లతో జరుగుతుందిఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సీనియర్ నాయకులు కందుల క్రాంతి కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనుకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, మంత సందీప్, సుంకపాక రాజు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాంబాబు, పెద్ది రాజు, పోతు అనిల్ కుమార్, సంజీవ్, హనుమంతు, ప్రేమ్ చారి, అసద్, లింగం రాకేష్, హరీష్, గోపి, సంతోష్, రావికంటి సాయి, సింగం ప్రసాద్, జీవన్ గౌడ్, నవీన్, శివ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వేములవాడ ప్రముఖ డాక్టర్ కోటగిరి మనోహర్ కు మోడి సుపరిపాలన పుస్తకం పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు భారత దేశ చరిత్ర లో భారత ప్రధాని గా పుష్కర కాలం పాటు హ్యాట్రిక్ ప్రధానిగా దేశాన్ని అన్నీ రంగాల్లో ముందుకు తీసుకెళ్లి చున్న నరేంద్ర మోదీ గారి అభివృద్ధి ఫలాల బుక్స్ ను డా కోటగిరి మనోహర్ గారికి అందచేసిన బండి సంజయ్ ఇచ్చట రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోపి నియోజకవర్గం ఇంచార్జీ చెన్నమనేని వికాస్ రావు సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ మరియు వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అల్లాడి రమేష్ బీజేపీ పట్టణ నాయకులు మరియు హాస్పిటల్ సిబ్బంది మహేశ్ ప్రశాంత్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.





# రామకృష్ణ కాలనీ, మల్లాపూర్ లలో ఘనంగా "స్వచ్ఛ పాఠశాల"

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలంలో మల్లాపూర్ , రామకృష్ణ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులు "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని ఘనంగా ,విజయవంతంగా నిర్వహించారు. . ఈకార్యక్రమానికి బీజేపీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.పాఠశాల ఆవరణలను శుభ్రం చేసే ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రామకృష్ణ కాలనీ , మల్లాపూర్ పాఠశాలలలోని చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను సుందరంగా స్థానిక బిజెపి శ్రేణులు శ్రమదానం చేయడం జరిగిందని తెలిపారు. ఇల్లుతో సమానంగా పాఠశాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంఏర్పడుతుందన్నారు.విద్యార్థులకు చిన్నతనం నుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వల్ల వారు ఆరోగ్యకరమైన పౌరులుగా ఎదుగుతారని, విద్యాసంస్థల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ప్రజలు , ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.





## మానవత్వంతో రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం.

### కోడి మాల శ్రీనివాసరావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యూత్ ఫర్ సొసైటీ వ్యవస్థాపకులు కొడిమాల శ్రీనివాసరావు (0–జవ 48 సార్లు రక్తదాత) ఆధ్వర్యంలో ప్రముఖ చారిత్రాత్మక దేవాలయం వేయి స్తంభాల గుడి ప్రాంగణంలో రక్తదానం అపోలపై ప్రజలకు భక్తులకు ,టూరిస్టులకు అవగాహన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కన్నా గొప్పదైనదని దీని ద్వారా ప్రత్యక్షంగా ముగ్గురి ప్రాణాలను కాపాడచ్చని ప్రతి రక్తదానం మానవత్వంని ప్రధానంగా విలువలను తెలుపుతుందని, రక్తదానం కేవలం ఒక వైద్యపరమైన చర్య మాత్రమే కాదని ,ఇది సంఘీభావము ,కరుణ, మానవత్వం మరియు సామాజిక బాధ్యతకు నిదర్శనమని (18 సం నుండి 60 సంవత్సరాల వరకు) ఆరోగ్యవంతులైన ,అర్హులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయొచ్చని రక్తదానంతో బలహీనమైతమని కొంతమంది ఒక అభిప్రాయమని ఇది కేవలం ఒక అపోహ మాత్రమే అని రక్తదానం వల్ల మనలో నూతన రక్తకణాలు ఏర్పడి ఉత్తేజంతో, ఆరోగ్యంగా మరియు మానసికంగా ఉత్సాహంగా ఉంటామని ముఖ్యంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వ్యక్తుల ప్రాణాలను కాపాడి తాము కూడా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవిశ్రీప్రసాద్ ,సాకేత్ ,రక్షిత్ ,రిత్విక్, సంజన, సాయి రమేష్, మాస్టర్ అర్జున్ కార్తికేయ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.










## కాలేజీ విద్యార్థులకు ఉచిత బస్సు కల్పించాలి.

### మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత బస్సుల సౌకర్యం తొలగించాలి.

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాలేజీ చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి ప్రభుత్వ మహిళ ఉద్యోగులకు ఉచిత బస్సు సౌకర్యం తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి పేద విద్యార్థులు గ్రామాల నుంచి చదువుకోవడానికి నగరంలోని హాస్టల్లో చదువుతూ వారి తల్లి తండ్రుల మీద భారమై ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు పిల్లలు హాస్టల్లో ఫీజులు కట్టలేక పోతున్నారు ఇటువంటి పరిస్థితులలో మహిళా ఉద్యోగుల బస్సు సౌకర్యం తొలగించి ఆ స్థానంలో పేద కాలేజీ విద్యార్థులకు ఉచిత బస్సు కల్పించాలని వారి దగ్గరికి వచ్చి చాలామంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు విన్నవించారు వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని రాజనాల శ్రీహరి కోరారు.




# సంస్కృతి ఫౌండేషన్ వారి మహా చండీయాగం పరిపూర్ణం.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

6 స్థానిక కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాగనం లోని శ్రీ విష్ణు ప్రియ గార్డెన్ హాలులో ఏర్పాటు చేసిన శ్రీ చండీ మహా యాగం భక్తుల మధ్య ఘనంగా పరిపూర్ణ మైనది సంస్కృతి ఫౌండేషన్ ట్రస్ట్ వారి బాధ్యులు కక్కెర్ల. శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో 25 గురు వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణ మధ్య శ్రీ మహా చండీయాగము 116 హోమ గుండముల మధ్య 116 దంపతులు భక్తులు చిన్నారుల మధ్య అత్యంత వైభవంగా చండీ హోమ క్రతువు యోగ క్షేమానికి, విద్య, వివాహ, ఆరోగ్య, ఆర్థిక వ్యాపార, గ్రహ దోష, సర్వదోష, విశ్వ శాంతికై ఇట్టి హోవన క్రతువు ఘట్టం ఉదయం 9 గంటలకు ప్రారంభమై స్థల శుద్ధి, మహా గణపతి పూజ హోమం, శ్రీ చండి కాంబదేవికి పంచామృత అభిషేకం అనంతరం హోమము పరిపూర్ణమైనది, భక్తులందరు శ్రీ మంత్రాయైనమః అంటూ అమ్మవారిని భక్తి శ్రద్దలతో హోమములో నెయ్యి, నవదాన్యాలు, జాజికాయ, పండ్లు సంబంధిత పూజా సామాగ్రి తో జయ జయహే మహిషాసుర మర్థిని రమ్యక పర్థిని శైలసుతే అంటూ హోమములో వేశారు, భక్తులందరు పారాయణం చేసినారు, చివర ఎర్ర చందనం తో హావన ప్రక్రియ మహా పూర్ణహుతి ఆకాశం లో మేఘాల వలే హోమ పొగ కనులవిందు చేసి పరిపూర్ణ మైనది, అందరికి వేద ఆశీర్వాదములు తీర్థ ఘోష్టి అన్నప్రాసాధములతో పరిపూర్ణ మైనది.

## మాతృవియోగం పొందిన కాంగ్రెస్ నాయకుడు గోదాసి చిన్నిని పరామర్శించిన.

### వరంగల్ డిసిసి అధ్యక్షుడు మొహమ్మద్ అయుబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గీసుగొండ మండలం, ధర్మారం గ్రామం కాంగ్రెస్ నాయకునికి మాతృ వియోగం. గీసుగొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోదాసి చిన్న తల్లి యైన గోదాసి కోమల మరణ వార్త తెలిసి ఈరోజు పొద్దున స్వర్గియులైన మృత దేహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఓదార్చిన టీ పి సీ సీ డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, ఈరోజు కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, సీనియర్ నాయకులు జన్ను రవి, బత్తుల వినోద్, బిల్లా శ్రీకాంత్, సుందరగిరి శ్రీను తదితరులు, స్థానికులు పాల్గొన్నారని నల్గొండ రమేష్ తెలిపారు.



## వరంగల్ భద్రకాళీ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు.

### ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి ఆహ్వానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రమ్మగుట్ట శ్రీ భద్రకాళీ దేవస్థానంలో అత్యంత వైభవంగా జరగనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 15-6-2026 (సోమవారం) నుండి 17-6-2026 (బుధవారం) వరకు మూడు రోజుల పాటు ఈ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ ఆహ్వాన పత్రికను దేవాలయ ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు మరియు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్. సునీత కలిసి వరంగల్ కుడా చైర్మన్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసి అందజేశారు. ఈ మహోత్సవానికి విచ్చేసి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని వారు ఈ సందర్భంగా ఆహ్వానించారు.



## బ్రాహ్మణ సమావేశం విజయవంతం చేయాలి.. నాగభట్ల రవి శర్మ

### ఐదు ప్రధాన అంశాలపై చర్చ

### రాజమండ్రి లో మరో బ్రహ్మ గర్జన

ఐ.పోలవరం, జూన్ 14నీలగిరి వార్త

జులై 19 వతేది ఉదయం 10 గంటల కు రాజమహేంద్రవరం మన్యం గార్డెన్స్ లో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధికార ప్రతినిధి, బ్రాహ్మణ కార్పొరేషన్ ముమ్మిడివరం మాజీ కోఆర్డినేటర్ నాగాభట్ల రవి శర్మ ఆదివారం పిలుపునిచ్చారు.ఈసందర్భంగా ఆహ్వాన కమిటీ నుండి బులుసు బాబీ కరపత్రాలు అందజేశారు.ఆహ్వాన కమిటీ నాయకులు బ్రహ్మశ్రీ భమిడిపల్లి బాబు ఆధ్వర్యంలో మరో బ్రహ్మ గర్జన కార్యక్రమం జరగబోతోందని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన అన్ని సంఘ నాయకులు, అర్చకులు, పురోహితులు, వ్యాపారులు, ఉద్యోగులు, వివిధ రంగాల్లో పనిచేసే బ్రాహ్మణ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు. బ్రాహ్మణ ఐక్యత బలోపేతం తోపాటు పలు ప్రధాన అంశాలపై చర్చ గోష్ఠి జరుగుతాయని బ్రాహ్మణ జాతి బలోపేతానికి జరగబోయే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం అనంతరం భోజన ఏర్పాట్లు ఉన్నాయన్నారు.




## అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహణ

కాకినాడ, నీలగిరి వార్త

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్, కాకినాడలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు అధ్యక్షత వహించారు.క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఆయన కుమార్తె యాళ్ళ సాయి విజయదుర్గతో పాటు బి. శ్రీను, బి. ప్రసాద్, జి. జయసూర్య, పి. వీరేష్, పి. అశోక్ వీర్, కె. వెంకట్, ఎం. నారాయణ, ఎ. లక్ష్మణ్ రక్తదానం చేశారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ వైద్యులు ణతీ. కామరాజు మరియు సిబ్బంది శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రక్తదాన శిబిరాల చైర్మన్ అలై. దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ, స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఒక యూనిట్ రక్తం అనేక మంది ప్రాణాలను రక్షించగలదని, యువత రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.మాజీ జిల్లా గవర్నర్ అలై. కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. సమాజంలో రక్తదానంపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు అలై. యడవిల్లి మురళీధర్, జోన్ చైర్‌పర్సన్ అలై. కె. శ్రీదేవి, అలై. పడాల సూర్యనారాయణ రెడ్డి, అలై. యాళ్ళ పద్మ, అలై. ఎన్. వెంకటేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి అలై. డి. శ్రీనివాసరావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు రక్తదాతలు, వైద్య సిబ్బంది మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# డాక్టరేట్ అందుకున్న కొండ మల్లేశం గౌడ్

## సామాజిక సేవ,మీడియా రంగాల్లో విశిష్ట సేవలకు అంతర్జాతీయ స్థాయి గౌరవ డాక్టరేట్

## ఆనందం వ్యక్తం చేస్తున్న స్నేహితులు, బంధువులు,తోటి జర్నలిస్టులు

నీలగిరి వార్త
జూన్ 14రామన్నపేట ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు, సామాజిక సేవకుడు కొండ మల్లేశం గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ (నశీఅశీతీఅం ఝబఋ) ప్రదానం చేశారు. ఈ మేరకు శనివారం న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌తో పాటు జాతీయ పురస్కారాన్ని అందజేశారు.మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఫరీదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. సామాజిక సేవ, విద్యా చైతన్యం, మీడియా రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.లారీ క్లీనర్‌గా తన జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన మల్లేశం గౌడ్, కృషి మరియు పట్టుదలతో జర్నలిస్టుగా, సామాజిక సేవకుడిగా, పత్రికా వ్యవస్థాపకుడిగా గుర్తింపు పొందారు. డ్రైవర్‌గా పనిచేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించి ఎం.ఏ. పొలిటికల్ సైన్స్, ఎం.ఏ. మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం పట్టాలను సాధించారు.జై గౌడ,ప్రజా కలం,లోకల్ టైమ్స్,తేజా టీవీ, సుదినం తదితర మీడియా సంస్థల్లో సేవలందించిన ఆయన, అనంతరం ప్రజల సమస్యలకు వేదికగా "స్థానికం" పత్రికను స్థాపించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, 49 మంది యువకులకు డ్రైవింగ్ శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించారు.అలాగే "చదువు--వెలుగు" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు విద్యాబోధన, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ,సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు సహాయం చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.కొండ మల్లేశం గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల ఆయన స్నేహితులు, బంధువులు,గ్రామస్తులు,తోటి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.







# దేశవ్యాప్తంగా 73 మందికి గౌరవ డాక్టరేట్లు

## ఉమ్మడి నల్గొండ జిల్లాకు రెండు డాక్టరేట్లు

## తెలంగాణ నుంచి ఆరుగురికి అరుదైన గౌరవం

నీలగిరి వార్త

మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 73 మంది విశిష్ట వ్యక్తులకు గౌరవ డాక్టరేట్‌లు (హానరిస్ కాజా) ప్రదానం చేశారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్‌లతో పాటు జాతీయ పురస్కారాలను అందజేశారు.సామాజిక సేవ, విద్య, వైద్యం, సాహిత్యం, ప్రజాసేవ తదితర రంగాల్లో విశేష సేవలందించిన వ్యక్తులను ఎంపిక చేసి ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 73 మందిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు చోటు దక్కించుకోగా, వారిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు ఉండటం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, సీనియర్ జర్నలిస్టు, స్థానికం చీఫ్ ఎడిటర్ కొండ మల్లేశం గౌడ్ ఈ గౌరవాన్ని అందుకున్నారు. అలాగే నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అంతటి చాణిక్య మధుకిరణ్ గౌడ్, కాన్సిటో మైండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా సేవలందిస్తూ గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు.రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే ఉత్తరాఖండ్‌కు చెందిన 11 మంది అత్యధికంగా గౌరవ డాక్టరేట్‌లు అందుకోగా, పశ్చిమ బెంగాల్ నుంచి 8 మంది, మహారాష్ట్ర నుంచి 7 మంది, ఛత్తీస్‌గఢ్ నుంచి 6 మంది, తెలంగాణ నుంచి 6 మంది ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి చెరో నలుగురు, కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి చెరో ముగ్గురు ఎంపికయ్యారు. హర్యానా, పంజాబ్, బీహార్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి చెరో ఇద్దరు, కర్ణాటక నుంచి ఒకరు గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు.ఒకే వేదికపై దేశవ్యాప్తంగా 73 మంది ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేయడం విశేషంగా నిలవగా, తెలంగాణకు చెందిన ఆరుగురిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకోవడం జిల్లావాసుల్లో ఆనందాన్ని నింపింది.







# ఘనంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు ఆర్శనపల్లి సూర్యరావు జన్మదిన వేడుకలు...

## శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.

నీలగిరి వార్త - కూకట్ పల్లి

రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు ఆర్శనపల్లి సూర్యరావు జన్మదిన సందర్భంగా కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సూర్యరావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం పుష్పవృక్షాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సూర్యరావు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు,ఆకుల వెంకట స్వామి,జిల్లా కార్యదర్శి యంజాల పద్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సూర్యరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...



# రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమ నిర్మాణానికి ఆర్. కృష్ణయ్య మద్దతు

నీలగిరి వార్త జూన్ 14హైదరాబాద్ ప్రతినిధి

రెడీ టు సర్వ్ ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్, మరియు రాకేష్ దత్త ఆశ్రమం వాలంటీర్లు కలిసి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వనస్థలిపురంలో 300 మంది వృద్ధులకు ఉచిత ఆశ్రయం కల్పించే లక్ష్యంతో నిర్మించనున్న వృద్ధాశ్రమ ప్రాజెక్టు వివరాలను ఆయనకు తెలియజేశారు.సమాజంలో నిరాధార వృద్ధులకు సురక్షితమైన నివాసం,ఆహారం,వైద్య సేవలు అందించాలనే రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సంకల్పాన్ని ఆర్. కృష్ణయ్య అభినందించారు.ఈ మహత్తర సేవా కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.వృద్ధాశ్రమ నిర్మాణానికి ప్రజల సహకారం కోరుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు, కనీసం ఒక చదరపు అడుగు లేదా అంతకంటే ఎక్కువ స్థల నిర్మాణ వ్యయాన్ని ఒక్కో చదరపు అడుగుకు రూ.3,500 చొప్పున విరాళంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు అందించే ప్రతి చిన్న సహాయం వృద్ధుల జీవితాల్లో భరోసాను నింపుతుందని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ పిలుపునిచ్చింది. వనస్థలిపురం,హైదరాబాద్‌లో నిర్మించనున్న ఈ ఉచిత వృద్ధాశ్రమం 300 మంది వృద్ధులకు శాశ్వత ఆదరణ గృహంగా నిలవనుంది.



# ఎస్సీ ఎస్టీ కులాల అభ్యున్నతికి ప్రతి ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ కాన్షి రామ్ ఆశయా సాధకుడు సత్యానందం వల్లూరి డిమాండ్ చేశారు

జగ్గంపేట నీలగిరి వార్త కాకినాడ జిల్లా జూన్ 14

ఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించి వివాహాలు జరిపినప్పుడు కచ్చితంగా వరకు ఏ ప్రభుత్వం అయినా ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు గతంలో సంబంధిత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం చేయడం లేదని ఇప్పటికైనా వారికి చేయూతని ఇస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆయన కోరారు అగ్రకులాలకు సమానంగా చిన్నపాటి కులాలు ఎదగాలంటే ప్రభుత్వ సహాయం తప్పనిసరి అని ఈ సందర్భంగా ఆయన గండేపల్లి మండలం ఓ రాగంపేటలో ఉన్న పరిణయ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన కోరారు సంబంధిత కులాలకు ఎటువంటి కష్టం నష్టం తదితర విషయాలపై తాను స్థానికంగా అందుబాటులో ఉంటానని సంబంధిత ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గంగరాజు. జాన్ వెస్లీ. వెంకట్రావు. తాతారావు. దివాకర్. సత్తిబాబు. రాజు. దానియేలు. ధర్మ ప్రసాద్. నరేంద్ర బాబు. లావరాజు. సెబెస్టిన్ రాజ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రారంభోత్సవానికి ముందే ప్లే గ్రౌండ్, మన పాఠశాల ఆవరణలోని ప్లే వాలీబాల్ గ్రౌండ్ లను శుభ్రంగా చేయించిన దండు.అశోక్ గ్రామ సర్పంచ్ వెలటూర్

నీలగిరి వార్త జూన్ 14.వనపర్తి జిల్లా ప్రతినిధి.

పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామం లో, నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, గ్రామ సర్పంచ్ దండు.అశోక్ ముందు చూపుతో ఆలోచించి, ఆదివారం రోజు జడ్పీ హైస్కూల్ ఆవరణలో, జెసిబి తో పిచ్చి మొక్కలు గడ్డిని, చదును చేయించి, మట్టి వేసి వాలీబాల్ , కోకో, కబడ్డీ కి సంబంధించిన కోర్టులను రెడీ చేయిస్తున్న గ్రామ సర్పంచి గారిని, గ్రామస్తులు అభినందిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల బృందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూరు.







# జేఎన్ టి యు హెచ్ లో నూతనంగా రెక్టార్, రిజిస్ట్రార్ లు నియామకం..

## శుభాకాంక్షలు తెలిపిన జేయన్టీయుహెచ్ జేఏసీ, ఎన్ . ఎస్ . యూ. ఐ నేతలు..

నీలగిరి వార్త - కూకట్ పల్లి

జేయన్టీయు హెచ్ యూనివర్సిటీ రెక్టార్ ప్రొ. ఎ. దామోదరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎ. జయలక్ష్మిలకు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జేయన్టీయు హెచ్ ఎన్ . ఎస్ . యూ. ఐ, జేఏసీ వర్కింగ్ ప్రెజిడెంట్ వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జేయన్టీయుహెచ్ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించి శాస్త్ర సాంకేతికంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తు తీర్చి దిద్దేందుకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. రెక్టార్ ప్రొ. ఎ. దామోదరం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎ. జయలక్ష్మిలు మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి అధునాతన సౌకర్యాలతో కూడిన గుణాత్మక విద్యాబోధనను అందేందుకు కృషిచేస్తాము, యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారుల సేవలు సక్రమంగా అందేలా కృషి చేస్తామని తెలిపారు.సన్నీ ఇమాన్యుయేల్,అధ్యక్షులు, యన్. ఎస్ . యూ. ఐ జేఎన్ టి యూహెచ్..





# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## గండేపల్లి ఎస్సై శివ నాగబాబు

జగ్గంపేట నీలగిరి వార్త జూన్ 14

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం కే గోపాల్ పురం గ్రామంలో దివి 14. 6 .2026వ తేదీ సాయంత్రం కే గోపాలపురం గ్రామం శివారులో జరుగుతున్న కోడిపందాల జోదంపై గండేపల్లి ఎస్సై శివ నాగబాబు వారి సిబ్బందితో మెరుపు దాడి చేసి నలుగురు వ్యక్తులను రెండు కోళ్లను రెండు కత్తులను 1200 రూపాయలును స్వాధీనం చేసుకొని కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు....

# మోడీ సుపరిపాలన పుస్తకాల పంపిణీలో కేంద్ర మంత్రి బండి సంజయ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## 27వ వార్డు కౌన్సిలర్ రేగుల రేణుక ఇంటికి వచ్చి పలకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 27వ వార్డులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు డాక్టర్ మనోహర్, నెమలికొండ రాజేశ్వరి శర్మ, బాలచందర్‌ల నివాసాలకు స్వయంగా వెళ్లి, ప్రధాని మోడీ ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల విశేషాలతో కూడిన పుస్తకాలను అందజేశారు. అనంతరం 27వ వార్డు కౌన్సిలర్ రేగుల రేణుక, బీజేపీ నాయకుడు రేగుల శ్రీకాంత్ నివాసానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వారికి ఆత్మీయంగా పలకరించి, సాదర స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించిన నవభారత నిర్మాణ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త, నాయకుడు అభినందనీయుడని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోపి నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ మరియు వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.







# రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు...

## కేంద్ర, రాష్ట్రాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

## గత ప్రభుత్వ మూర్ఖత్వంవల్ల తెలంగాణ నష్టపోయింది

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకరిస్తున్నందునే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి

## గ్రామాల నుండి మండలాలు, నియోజకవర్గాలకు కనెక్ట్ చేసేలా రోడ్లను నిర్మిస్తున్నాం

## 7 ఏళ్లలో రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చా

## రోడ్ల కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

## స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్ ను అభివృద్ధి చేస్తున్నా

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ విప్ తో కలిసి వేములవాడ సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి

"రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం. గత ప్రభుత్వ మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన

నిధులొస్తున్నాయి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గత ఏడేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని చెప్పారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బొల్లారం గ్రామానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తో కలిసి వేమలవాడ -సిరికొండ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బొల్లారం నుండి సిరికొండ వరకు రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదిశ్రీనివాస్, బీజేపీ నేతలు ప్రతాప రామక్రిష్ణ, చెన్నమనేని వికాస్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... అభివృద్ధి పనుల్లో భాగంగా సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ నుండి సిరికొండ వరకు దాదాపు 18.21 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ, బలోపేతం చేసే పనులకు ఈరోజు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో కలిసి శంకు స్థాపన చేయడం సంతోషంగా ఉంది. కేంద్రం జ=×ఖీ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) కింద ఈ పనులకు 23 కోట్లు మంజూరు చేసింది. ఒప్పందం ప్రకారం... 6 నెలల్లో ఈ పనులను పూర్తి చేయాలని గడువు విధించడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా రహదారి విస్తరణ, బలోపేతం తోపాటు మధ్యమధ్యలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణం, పైప్ కల్వర్టుల నిర్మాణం, గ్రామాల పరిధిలో సీసీ డ్రైన్ల ఏర్పాటు, రోడ్డు భద్రతా చర్యలకు సంబంధించిన పనులు కూడా చేపట్టాల్సి ఉంది. మామిడిపల్లి, బావుసాయిపేట, రామన్నపల్లి, గోవిందరావుపేట తండా గ్రామాలతోపాటు ఈ రోడ్డు నుండి వెళ్లే ప్రయాణీకులకు, వాహనదారులకు ఎంతో సమయం ఆదా అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత గెలిపించిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నాం. గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 22 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసమే 10 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం. అందులో భాగంగా మేడిపల్లి గోవిందారం, మల్యాల నుండి కాచారం రోడ్ల విస్తరణ పనులకు 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి విస్తరించాం. కేవలం జాతీయ రహదారుల విస్తరణ కోసమే 5 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చినం. దీంతోపాటు జ=×ఖీ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్), జాతీయం ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి మిగిలిన నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో ఎంపీగా పనిచేసిన ఏ నాయకుడు కూడా ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చిన దాఖలాలు లేవు. మీకు తెలుసు... ఇటీవల చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి గోపాల్ రావు మీదుగా మల్యాల వరకు 50 కోట్ల రూపాయల వ్యయంతో 35 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించే పనులను ప్రారంభించుకున్నం. మొత్తం 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ రోడ్డును విస్తరించబోతున్నాం. జాతీయ రహదారుల విషయానికొస్తే... 2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే, 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి-సిద్దిపేట నేషనల్ హైవే పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. కరీంనగర్, జగిత్యాల ప్రజల చిరకాల వాంఛ గా ఉన్న కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 2 వేల 3 కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఈ విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తిగా సహకరిస్తున్నారు. ఢిల్లీకి వచ్చి కేంద్ర మంత్రిని కూడా కలిశాం. అతి త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టబోతున్నాం. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా సహకరిస్తున్నారు. నేను మళ్లీ చెబుతున్నా.... రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం. రాష్ట్రం ప్రతిపాదనలు పంపితేనే కేంద్రం నిధులిస్తుంది. గత ప్రభుత్వానికి సోయి లేకపోవడంవల్ల, మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన నిధులిస్తోంది. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత నా ధ్యాస, శ్వాస అంతా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా. గ్రామగ్రామాన, గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తా. రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుంటూ పార్లమెంట్ అభివృద్ధికి క్రుషి చేస్తా. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదాం... వేములవాడ, సిరిసిల్లసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం. కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుతున్నా అని తెలిపారు

# శంకరపట్నంలో వైభవంగా చిరుతల రామాయణం

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

శంకరపట్నం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న 'చిరుతల రామాయణ' ప్రదర్శనలు నేటితో ముగిశాయి. ఈ కార్యక్రమ ముగింపు సందర్భంగా ఈరోజు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. పురాతన కళకు ప్రాణం పోస్తూ..లింగాపూర్ గ్రామానికి చెందిన స్థానిక కళాకారులు రామాయణంలోని వివిధ ఘట్టాలలో తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రతి ఒక్క కళాకారుడు తమతమ పాత్రల్లో లీనమై, జీవం పోస్తూ ప్రదర్శన ఇవ్వడం విశేషం. మరుగున పడిపోతున్న పురాతన, జానపద కళలను బతికించుకునేందుకు లింగాపూర్ గ్రామ కళాకారులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని పలువురు గ్రామస్తులు, భక్తులు ఎంతగానో అభినందించారు. ఈ అద్భుత ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమం ప్రముఖ గురువులు, మహారాజశ్రీ అలివేలు సమ్మిరెడ్డి గ పర్యవేక్షణలో, ఆద్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. అలాగే, ఈ కార్యక్రమ విజయవంతానికి లికోదూరు తిరుపతి ప్రత్యేక పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ ప్రదర్శనలో కేవలం లింగాపూర్ గ్రామ కళాకారులే కాకుండా, పరిసర వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉత్తమ కళాకారులు కూడా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తరించి, కళాకారులను ఘనంగా సత్కరించారు.



# జర్నలిస్టు హక్కుల పరిరక్షణే ఆల్ ఇండియా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ లక్ష్యం

## జర్నలిజం అనేది కేవలం వృత్తి కాదు అది సమాజానికి దిశా నిర్దేశం చేసే బాధ్యత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



"సత్యం ధర్మం- న్యాయం" అనే మూడు మూల సూత్రాలపై మన ప్రయాణాన్ని కొనసాగిస్తోన్నాం . జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి కాదు, అది సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యత. అని ఏ ఐ జే పి ఎఫ్ (ూ×జీూఖీ) జిల్లా అధ్యక్షులు గర్దాస్ చంద్ర శేఖర్ అన్నారు. కామారెడ్డి లో కొందరు అర్హులైనవారికి, అలాగే అర్హులు కాని వారికి అక్రెడిటేషన్ కార్డులు ఎలా ఇచ్చారు. అలాంటి జర్నలిస్టుల గౌరవం, హక్కులు, భద్రత మరియు సంక్షేమం కోసం పోరాడటమే మా లక్ష్యం. జిల్లాలో అనేక యూనియన్లు ఉన్నప్పటికీ, జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేకుండా పోరాడే యూనియన్లు చాలా తక్కువ ఉదాహరణకు కామారెడ్డి జర్నలిస్టు లకు గత (18) సంవత్సరాల నుంచి పెండింగ్ లోనే ఉన్నాయి. అప్పటి పూర్తికే తప్ప అందుకే నిజమైన జర్నలిస్టుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడానికి ముందుకొచ్చింది. బలమైన జర్నలిస్టు శక్తిని నిర్మించడం మన బాధ్యత. జర్నలిస్టు హక్కుల పరిరక్షణే మన ఉద్యమం. అక్కృడిటేషన్ మన హక్కు... అది రాకుండా కొందరు అడ్డుపడుచున్నారు. జిల్లా లో అక్కృడిటేషన్ రాని జర్నలిస్ట్ లు ఈ రోజే కలువండి. జంతువులు సైతం తమ జాతిని కాపాడుకుంటాయి. కానీ జర్నలిస్ట్ యూనియన్ లని చెప్పుకుంటూ అధికారులకు ఊడిగం చేస్తున్నారు. వారికీ తగిన గుణపాఠం చెప్పాలిసిన సమయం ఆసన్నమైంది. మనను కేవలం ఓటు బ్యాంక్ గా వాడుకుని, దుష్ప్రచారం చేస్తున్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలు, ప్లాట్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డ్స్, అక్రెడిటేషన్ కార్డులు సాధించుకునే వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది.

# హామీలు నెరవేర్చకుంటే నిరవధిక సమ్మె ముస్సిపల్ కార్మికుల హెచ్చరిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు దాటుతున్నా మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ ఆరోపించారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు సరిపెల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీ ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అనారోగ్యంతో చనిపోయిన, వయసు పైబడి రిటైరైన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. డిమాండ్ల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. ఈ నెల 15 వరకు సీఎంకు లేఖల సంతకాల సేకరణ, 18, 19 తేదీల్లో నిరాహార దీక్షలు, 22న 'చలో కలెక్టరేట్', 29, 30 తేదీల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల క్యాంప్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం అప్పటికీ స్పందించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొబ్బల లచ్చయ్య, సావనపల్లి శ్రీనివాస్, కావాలా సత్తయ్య, గంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

